PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03 నెల్లూరు, 28.12.2012, శుక్రవారం సంపుటి : 32 సంచిక : 30 పేజీలు : 16, వెల : ₹ 4

24గం॥ చిన్నపిల్లల స్పెషలిస్టులచే వైద్యం చేయు ఏకైక చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్

నెలలు తక్కువ బిడ్డా ?
సంరక్షణ కొరకు...

పుట్టిన పిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (NICU)



Dr. T. Ravikumar's
రిచ్ హాస్పిటల్
రవి చిన్నపిల్లల హాస్పిటల్

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerteluguweekly.com

2013
పాఠకులకు, ప్రకటనకర్తలకు, చందాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. సం/-

# ఆర్భాటం జాస్తి - ప్రతిభావంతులు నాస్తి

## కాంగ్రెస్ సభలుగా ప్రపంచ తెలుగు మహాసభలు

తెలుగు రాని ముఖ్యమంత్రి అధ్వర్యంలో ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహిస్తే... అవి ఎంత ఘోరంగా అఘోరిస్తాయో తిరుపతిలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలు అద్దం పడుతున్నాయి. తెలుగుభాషకు, తెలుగు సంస్కృతికి కేంద్ర ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతనిస్తుందనడానికి ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతున్న 28వ తేదీనే తెలంగాణ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడంతో అర్థమైపోయింది.

రాష్ట్రంలో 30ఏళ్ల తర్వాత ప్రపంచ తెలుగుమహాసభలు జరుగుతున్నాయి. ప్రాంతాలకతీతంగా ప్రజాప్రతినిధులందరూ పాల్గొనాల్సిన సభలివి. ఆ సమయంలోనే తెలంగాణపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడంలో కేంద్రప్రభుత్వ ఉద్దేశ్యమేమిటి?


ప్రపంచ తెలుగు మహాసభలను ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ

తమిళభాషకు ప్రాచీనహోదా కల్పించిన కేంద్రం తెలుగుకు మాత్రం అంత ప్రాధాన్యతనివ్వడం లేదన్నది నిర్వివాదాంశం.

ఇక తిరుపతి మహాసభలు తెలుగును ఉద్ధరించాయా అంటే అదీ లేదు. ఇవేవో కాంగ్రెస్ మహాసభలన్నట్లుగా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వాలలో పైరవీలకు, సిఫార్సులకు పెద్దపీట వేస్తుంటారు. ఉద్యోగాలకో, పదోన్నతులకో, బదిలీలకో పైరవీలు జరిగితే సరే... తెలుగు మహాసభలలో తెలుగు సంస్కృతిపై కవితలు చదవడానికి, ప్రసంగాలు చేయడానికి కూడా పైరవీలు, సిఫారసులా? తెలుగు మహాసభలకు ప్రతినిధులను పిలవడం, ఎంపికచేయడం అంతాకూడా అధికారపార్టీ నాయకుల సిఫారసుల మీదుగానే జరిగింది. తెలుగులో అరకొర పరిజ్ఞానం (మిగతా6వ పేజీలో)


## క్రికెట్ ఎవరెస్ట్‌కు...

# "వన్డే" రెస్ట్



వండర్‌లకు వండర్... వరల్డ్‌లోనే థండర్... వన్డే క్రికెట్‌లోనైనా, వరల్డ్ క్రికెట్‌లోనైనా మెరుపుతీగ... క్రికెట్ చరిత్ర పుస్తకాన్ని తిరగేస్తే మెరిసే ధృవతార సచిన్ రమేష్ టెండూల్కర్ వన్డే క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు.

23ఏళ్లుగా రెండు తరాలవాళ్లు సచిన్ ఆటను మనసారా ఆస్వాదించారు. సచిన్ లేకుండా టీమిండియాను ఊహించుకునే వాళ్లు కాదు. సచిన్ లేకుంటే అది వన్డే అయినా, టెస్ట్ అయినా చూడడం దండగ అనుకునేవాళ్లు. భారత క్రికెట్ అంటే సచిన్, సచిన్ అంటేనే భారత క్రికెట్ అనే స్థాయికి ఎదిగాడు. 16ఏళ్ల వయసులో 1989లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. తొలి మ్యాచ్ దాయాది పాకిస్థాన్‌తోనే ప్రారంభమైంది. ఆ తర్వాత 2012 వరకు సచిన్ వెనుదిరిగి చూసింది లేదు. అతను బ్యాట్ పట్టుకుని (మిగతా6వ పేజీలో)



## ఒక మెదడు మరణంతో..

# 7 మందికి ప్రాణం

- "బ్రెయిన్"డెడ్ కేసుల్లో అవయవ దానానికి చట్టబద్ధత
- తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని మన రాష్ట్రంలోనూ ఖచ్చితంగా అమలు చేయడానికి సన్నాహాలు
- జనవరి 1, 2013 నుండి "బ్రెయిన్‌డెడ్" కేసులో 'జీవన్‌దాన్' తప్పనిసరి
- ఆనం రామనారాయణరెడ్డి చొరవతో స్పందించిన ప్రభుత్వం

"జీవన్‌దాన్"... ఒక మహోన్నత ఆశయంతో చేపట్టిన అవయవదాన పథకానికి ప్రభుత్వం పెట్టిన పేరిది. ప్రమాదంలో గాయపడి తీవ్రగాయాలతో ఆసుపత్రికి వచ్చిన రోగికి బ్రెయిన్‌డెడ్ (మెదడు మరణం) సంభవిస్తే ఆ రోగికి సంబంధించిన బంధువులకు కౌన్సిలింగ్ చేసి ఆ రోగి అవయవాలతో 7మందికి జీవం పోయగలిగే మహత్తర పథకమే ఈ జీవన్‌దాన్.
(మిగతా 10వ పేజీలో)




నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

మా "మురళీకృష్ణ" నేతి మిఠాయిలతో మా ఆత్మబంధువులు, కస్టమర్ దేవుళ్ళు అందరూ ఈ నూతన సంవత్సరాన్ని ఆనందంగా, తియ్యతియ్యగా ప్రారంభించాలని కోరుకుంటూ...

స్వీట్స్ గిఫ్ట్‌ప్యాకింగ్ బాక్స్‌లలో లభించును
డిసెంబర్ 31 మరియు జనవరి 1వ తేదీ మాత్రమే

మురళీకృష్ణ నేతిమిఠాయిలు
మద్రాస్‌బస్టాండ్ దగ్గర, నెల్లూరు. ఫోన్. 2336616, 2326888.
మరియు ఆర్టీసీ ఎదురుగా వున్న
మురళీకృష్ణ స్వీట్స్ నందు కూడా లభించును. ఫోన్: 2346544.



PDF Compressor Free Version



# అబ్బో... డిఆర్సీ జరిగింది!

- ఎప్పటిలాగే మారని అనవాయితీ
- మొక్కుబడి చర్చలతో ముగిసిన సమీక్షా పంచాయితీ


సమీక్షాసమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పితాని సత్యనారాయణ

ఈ నెల 22న జిల్లా సమీక్షా సమావేశాన్ని నెల్లూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. గతంలో డిఆర్సీ సమావేశాలే నిర్వహించడం లేదంటూ పెద్దఎత్తున మీడియాలో ఆరోపణలు రావడంతో ఇన్‌ఛార్జ్ మంత్రి పితాని సత్యనారాయణ స్పందించి నాలుగు నెలల క్రిందట సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఆరోజు చాలా అంశాల మీద చర్చించాల్సి వున్నప్పటికి కొన్నింటితోనే ముగించారు. ఈసారి సమావేశంలో కూడా అదే తంతు చోటుచేసుకుంది. ఇన్‌ఛార్జ్‌మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎజెండాలోని 11అంశాలు చర్చకురాలేదు. సమావేశం ప్రారంభం కాగానే వెంకటగిరి ఎమ్మెల్యే రామకృష్ణ ఉరితాడు సన్నివేశంతో రక్తి కట్టించారు. తమ ప్రాంతం రైతులకు నీళ్లివ్వకుంటే ఉరే గతని పోడియం ముందు బైఠాయించారు. ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి దీనిని పబ్లిసిటీ స్టంట్‌గా అభివర్ణించడంతో కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యులు కొద్దిసేపు సరదాగా గొడవపడ్డారు. గూడూరు ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాద్‌రావు చిల్లకూరు మండలంలో జరుగుతున్న అక్రమ సిలికా మైనింగ్‌పై మాట్లాడగా, కావలి ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు కావలి కాలువకు నీరందించేందుకు సంగం ఆనకట్ట వద్ద ఇసుక బస్తాలు వేయాలని కోరారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే పరసా రత్నం, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి, తిరుపతి ఎంపీ చింతా మోహన్, ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రహ్మణ్యం, యండవల్లి శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డిలు పలు సమస్యల మీద మాట్లాడారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సభ్యులు అడిగిన ప్రశ్నలకు, సందేహాలకు వివరణలిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్, జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, అదనపు జాయింట్ కలెక్టర్ బి.రామిరెడ్డితో పాటు ఇతర శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు.

# ఓట్ల చేర్పుల్లో వెనుకబడ్డ వైకాపా!

## జగన్ గాలినే నమ్ముకుని ఓట్లను వదిలేసారు



వర్ధించేవాడు మనవాడైతే... బంతికి చివర కూర్చున్నా ఇబ్బంది లేదన్నట్లుగా వుంది జిల్లాలో సహకార సంఘాలలో ఓటర్ల చేర్పు వ్యవహారం.

సహకార ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో మూడు ప్రధానపార్టీలు ఆ దిశగా సమాయత్తం కావడం తెలిసిందే! ప్రజల్లో జగన్ ప్రభంజనం, వైయస్సార్ కాంగ్రెస్ కేడర్ హుషారుగా వుంది. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వుంది. జిల్లాలోనూ ఇదే వాతావరణం వుంది. కాని ఏం లాభం? సహకార సంఘాలకు సంబంధించి ఓటర్ల చేర్పులు వైయస్సార్ కాంగ్రెస్‌శ్రేణులు వెనుకబడ్డాయని తెలుస్తుంది. దీనికి కారణం అనుభవజ్ఞులైన నాయకులు లేకపోవడమే. ఎక్కువమంది కొత్తవాళ్లు కావడం, సహకార ఎన్నికలను ఏ విధంగా ఎదుర్కోవాలో తెలియనివాళ్లు కావడంతో ఓటర్ల చేర్పులో సక్సెస్ కాలేకపోయారు.

జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనే కాంగ్రెస్ నీరసంగా వుంది. ప్రజల్లో ఆ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకత వుంది. కాని చేతిలో అధికారం వుంది. పాత సహకార సంఘాలు ఎక్కువ భాగం వారి ఆధీనంలోనే వున్నాయి. ఓటర్ల చేర్పుల్లో కీలకపాత్ర పోషించే పెయిడ్ సెక్రటరీలు కూడా అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు పోవాల్సిందే! కాబట్టి ఓటర్ల చేర్పుల్లో కాంగ్రెస్ నాయకులే పైచేయి సాధించారు. ఆఖరకు వైకాపాకు రాష్ట్రస్థాయిలో సైతం పెద్దదిక్కుగా వున్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి సొంత మండలం మర్రిపాడులోని రెండు సొసైటీలలో కాంగ్రెస్‌వాళ్లే అత్యధికంగా ఓట్లు చేర్పించడం విశేషం. వైకాపా వారు మాత్రం ఓట్లు చేర్పించకుండా సీట్లపై అంచనాలు వేసుకుంటున్నారు.



## కొమ్మికి వెంకటగిరేనా?

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సీట్ల విషయంలో సిగపట్లు ఎక్కువగానే వున్నాయి. మేకపాటి కుటుంబమే జిల్లాలో మూడుసీట్లు ఆశిస్తుండడంతో కొత్తగా పార్టీలో చేరాలనుకునేవారికి పలు సమస్యలు ఎదురవుతున్నాయి. ఎమ్మెల్యే సీటు ఇస్తామని చెప్పి ఆత్మకూరు మాజీఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడును వైయస్సార్ కాంగ్రెస్‌లోకి తీసుకున్నారు.

అయితే ఆత్మకూరు నియోజకవర్గంలో ఆయన బలమైన నాయకుడు కావడం, ప్రజల్లో ఆదరణ వుండడం, కమ్మ సామాజికవర్గానికి జిల్లాలో ఒక సీటైనా ఇవ్వాల్సి వుండడంతో ఆయనను ఆత్మకూరు అసెంబ్లీకి నిలబెట్టే ఆలోచనను పార్టీ చేసింది. కొమ్మిని ఆత్మకూరుకు నిలబెట్టాలనే ఆలోచనతో మేకపాటి సోదరుల గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్లయ్యింది. మేకపాటి వాళ్ల సొంత మండలం మర్రిపాడు ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోనే వుంది. కొమ్మి ఆత్మకూరు ఎమ్మెల్యే అయితే మేకపాటికి తలనొప్పులు తప్పవు. అందుకే తమ సొంత మండలం వున్న ఆత్మకూరును తమకే వదిలేసి, కొమ్మికి ఇంకెక్కడయినా ఇవ్వండని మేకపాటి వాళ్లు కోరారు. దాంతో కొమ్మిని వెంకటగిరికి పంపించవచ్చని తెలుస్తుంది.

కొత్త సంవత్సరంలోనైనా...

# పాత ఆశలు పండేనా?

- ఎండమావిలా నామినేటెడ్ పదవులు
- నోర్లు తెరచి ఎదురుచూస్తున్న నేతలు



గంటలు... రోజులు... వారాలు... నెలలు... సంవత్సరాలు... కళ్లెదుటే గిర్రున తిరుగుతున్నాయి. కాని కళ్లల్లో నింపుకున్న ఆశలు మాత్రం ఫలించడం లేదు. ఎన్నేళ్లి ఎదురుచూపులు. ఎంతకాలం పదవుల కోసం ఈ పడిగాపులు. కాంగ్రెస్‌నేతల్లో కార్యకర్తల్లో తీరని నిర్వేదం... తీవ్ర ఆవేదన. సంవత్సరాలు గిర్రున తిరిగిపోతున్నా ప్రభుత్వం నామినేటెడ్ పదవులు భర్తీచేసే విషయాన్ని పట్టించుకోకపోతుండడంతో కాంగ్రెస్ నేతలు తీవ్ర అసంతృప్తిలో వున్నారు.

దాదాపు 9ఏళ్ల నుండి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే వుంది. 2004లో అధికారంలోకి వచ్చాక అప్పటి ముఖ్యమంత్రి దివంగత వై.యస్.రాజశేఖరరెడ్డి నామినేటెడ్ పదవులను భర్తీ చేసారు. అప్పట్లో మన జిల్లాకు సంబంధించినంతవరకు ఇచ్చిన పదవులు కార్యకర్తలలో అసంతృప్తిని మిగిల్చాయి. ఎందుకంటే ఆరోజు పార్టీ కోసం పనిచేసిన వాళ్లకంటే, పార్టీకి సంబంధంలేనివారికి పెద్దపెద్ద పదవులు కట్టబెట్టారు. మూడేళ్లకు నామినేటెడ్ పోస్టుల పదవీకాలం ముగియగా తిరిగి వైయస్ కూడా వాటిని భర్తీ చేయలేదు. 2009లో రెండోసారి అధికారంలోకి వచ్చాక ఇక నామినేటెడ్ పదవులు భర్తీ చేద్దామనుకునే తరుణంలో వై.యస్. దుర్మరణం చెందారు. ఆ తర్వాత రోశయ్య నామినేటెడ్ పదవుల జోలికే పోలేదు. కిరణ్ వచ్చి రెండేళ్లయినా ఆయన కూడా నామినేటెడ్ పోస్టుల విషయాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఇటీవల వైకాపాలోకి వలసలు అరికట్టడానికి త్వరలో నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారు గాని ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. రేపోమాపో అంటూ వాయిదా వేస్తూ వస్తున్నారు.

...లో చేవూరు దేవకుమార్‌రెడ్డి, సి.వి.శేషారెడ్డి, చెంచలబాబుయాదవ్, హరిబాబుయాదవ్, నేదురుమల్లి రాజ్యలక్ష్మి, పందిళ్లపల్లి అరుణమ్మ... ఇలా ఎందరో నామినేటెడ్ పదవుల ఆశావహుల జాబితాలో వున్నారు. వీళ్లంతా గత 9ఏళ్లుగా పదవుల కోసం ఎదురుచూస్తున్నవాళ్లే! 2013లో కూడా ఆ ఎదురుచూపులే వుంటాయో, లేక ఆశలు చిగురిస్తాయో చూడాలి!

రోడ్డు నిర్మాణానికి...

# మంత్రుల శంకుస్థాపన


ఆరులైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న మంత్రులు పితాని, ఆనం

నెల్లూరు దర్గామిట్టలో శబరి శ్రీరామక్షేత్రం నుండి వేదాయపాలెం వరకు జిఎన్‌టి రోడ్డు ఆరులైన్ల విస్తరణ పనులకు 22వ తేదీ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పితాని సత్యనారాయణ, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ 18కోట్లతో మినీబైపాస్‌రోడ్డును ఆరులైన్లుగా, 10కోట్లతో పొదలకూరురోడ్డును 4లైన్లుగా మారుస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్, ఇన్‌ఛార్జ్ డీసీసీ అధ్యక్షులు చాట్ల నరసింహారావు, నగరపాలక సంస్థ కమీషనర్ టి.యస్.ఆర్. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఫర్నిచర్ వారి
అమ్మ ఫర్నిచర్‌మాల్
మినీబైపాస్‌రోడ్డు, నెల్లూరు.
ప్రపంచస్థాయి మోడల్స్
ఇంపోర్టెడ్ & ఇండియా ఫర్నిచర్

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

Mayuri Restaurant
MULTICUISINE
Pogathota, Nellore
☎ 2329601, 2349679
INDIAN
TANDOOR
NELLORE DUM BIRIYANIES
ICE-CREAMS
CHINESE
MEALS
Carry Home
For HOME DELIVERY
CALL - 2336889
We undertake OUT-DOOR CATER

Venkataramana Vilas
Padmavathi Fast Foods
High Quality Pure Vegetarian
TIFFIN, COFFEE, MEALS, ICE-CREAMS & COOL DRINKS
POGATHOTA, NELLORE. ☎ 2328659, 2349677

PDF Compressor Free Version




# వై.యస్.ఆర్. కాంగ్రెస్‌లో... నాయకులకు నో వేకన్సీ

- యువతరానికే టిక్కెట్
- తెలుగు దేశమే టార్గెట్



**1982లో ఆనాటి మహానటుడు డాక్టర్ నందమూరి తారక రామారావు కాంగ్రెస్‌పార్టీకి ప్రత్యామ్నాయంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయపార్టీ పెట్టాలని సంకల్పించి తన నిర్ణయాన్ని ప్రకటించినప్పుడు ఆ పార్టీకి నాయకులే లేరు. నందమూరి అభిమానులే పార్టీ కార్యకర్తలుగా రామారావు అభిమాన సంఘ నాయకులే పార్టీ నేతలుగా పార్టీని ప్రారంభించాడు యన్.టి.ఆర్. రంగులేసుకునేవాడు రాజకీయం ఏం చేస్తాడులే అనుకున్న నాటి నాయకులెవ్వరూ ఆ పార్టీ వైపు కన్నెత్తి కూడా చూడలేదు. అతితక్కువ సమయంలోనే తన అభిమానులద్వారానే పార్టీని, పార్టీ లక్ష్యాలను ప్రజలకు చేరువ చేయడంలో తన ప్రతిభను చూపించి 1983లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 204సీట్లను కైవసం చేసుకుని ఒక ప్రభంజనంలా తెలుగుదేశంపార్టీని అధికారంలోకితెచ్చి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాడు స్వర్గీయ నందమూరి.**

**నేడు వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ స్థితి అలాలేదు. పరిస్థితులు పూర్తిగా వేరుగా కనపడుతున్నాయి. దాదాపు 30సంవత్సరాలు కాంగ్రెస్‌పార్టీకి విధేయుడిగా ముఖ్యమంత్రి స్థానమే లక్ష్యంగా తనదైన తరహాలో రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించి, 2004లో ప్రజలచేత ఎన్నుకోబడిన మొట్టమొదటి ముఖ్యమంత్రి అభ్యర్థిగా అఖండ విజయాన్ని సాధించిన ఖ్యాతి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డిది. ఆయన ప్రజానాయకుడు. నందమూరి తారక రామారావుని, డాక్టర్ రాజశేఖరరెడ్డితో పోలిస్తే, యన్.టి.ఆర్. కన్నా గొప్పనాయకుడు వై.యస్.ఆర్. రామారావు సినీ రంగంలో తానొక 'స్టార్'గా ఎదిగి లక్షలాది మంది అభిమానులను తన నటనతో మెప్పించి వారందరి అండదండలతో రాజకీయ అరంగేట్రం చేసి నాయకుడిగా అవతరించాడు.**



కాని వై.యస్. ప్రస్థానం అదికాదు, ఎక్కడో కడపజిల్లాలోని పులివెందుల అనే ఒక చిన్న పల్లెటూరులో వైద్యుడిగా తన జీవితాన్ని ప్రారంభించి, రాజకీయాల పట్ల ఆసక్తితో అంచెలంచెలుగా ఎదిగి, ఆంధ్రప్రదేశ్ మొత్తంలో తన కోసం ప్రాణాలైనా ఇవ్వడానికి సిద్ధం అనే ఆత్మీయ అభిమానులను ప్రతి జిల్లాలోనూ సంపాదించుకుని, నాయకుడంటే ఇలా వుండాలని ప్రతి తెలుగువాడి నోట అనిపించుకుని, 1474 కిలోమీటర్ల పాదయాత్ర ద్వారా అభినవ గాంధీగా పిలిపించుకుని, 2004 ఎన్నికలలో తన సొంత అజెండాతో కాంగ్రెస్‌పార్టీని గెలిపించుకుని ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మహానాయకుడు డాక్టర్ రాజశేఖరరెడ్డి. కేవలం ముఖ్యమంత్రిగా పిలిపించుకోవడమే కాక, రాష్ట్రంలో ఇప్పటివరకూ ఏ నాయకుడూ ఇవ్వలేనన్ని అభివృద్ధి పథకాలని వాటి ఫలాలని రాష్ట్ర ప్రజలకు చూపించి, ప్రతి తెలుగువాడి గుండెలో దైవమై కొలువైన అపురూప చరిత్ర ఆయనది. వరుసగా రెండుసార్లు కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత ఆయనది.

విధి వంచించిందో లేక విధేయులే వంచన చేశారో తెలియదుకాని ప్రజల హృదయాలలో తాను ఇంకా మంచి స్థానాన్ని సంపాదించుకోవాలనే సంకల్పంతో రచ్చబండ కార్యక్రమానికి బయలుదేరిన ఆయన తాను ప్రయాణించిన హెలికాప్టర్ ద్వారానే అశువులు బాసి ప్రజల గుండెలలో ఆరని దీపమై నిలిచిపోయాడు.

ఆ ప్రజానేత మరణంతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు అతః పాతాళానికి జారిపోయాయి. అభివృద్ధి పథకాలు అటకపైకి చేరాయి. ఆయన వారసుడిగా వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని వై.యస్. ఆశీస్సులతో గెలిచిన ఎమ్మెల్యేలే సంతకం చేశారు. వై.యస్. ఆత్మసాక్షిగా జగన్ తమ నాయకుడని నినదించారు. కాని అప్పటికే వై.యస్. నీడలో కాంగ్రెస్‌పార్టీ కనుమరుగైపోతుందని భయపడుతుండిన కాంగ్రెస్ వృద్ధజంబూకాలు ఇదే అదునుగా ఢిల్లీ పెద్దల వద్ద జగన్ నాయకత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. వై.యస్. కుటుంబానికి సి.యం. పదవిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ కనుమరుగైపోతుందని, కుటుంబ పాలన వేదికగా వై.యస్. ప్రభ వెలిగిపోతుందని అతినేత్రి చెవిన వేశారు. దాంతో జరిగిన పరిణామాలేమిటో అందరికీ తెలిసినవే. తన తండ్రి మరణవార్త విని ప్రాణాలు వదిలిన కుటుంబాలను పరామర్శించాలని జగన్ భావించడం, అందుకు 'సోనియా' నో చెప్పడంతో జగన్ కాంగ్రెస్ నుండి బయటకు రావడం, వై.యస్.ఆర్.కాంగ్రెస్‌పార్టీ స్థాపించడం, ఓదార్పుయాత్రల ద్వారా తన పార్టీని ప్రజల మనసుల్లోకి తీసుకువెళ్లడం, దేశ చరిత్రలోనే అతితక్కువ కాలంలో ఎక్కువ మందిని ప్రభావితం చేసిన పార్టీగా వై.యస్.ఆర్.కాంగ్రెస్‌పార్టీని అవతరింపజేయడం... అన్నీ చకచకా జరిగిపోయాయి. అన్నింటికంటే ముఖ్యంగా వై.యస్. కుమారుడిగా జనంలోకి వెళ్లిన "జగన్" తన పట్టుదల, కార్యదక్షత, ధైర్యం, మొండితనంతో తనను తాను రుజువు చేసుకుని వారసుడిగా కాకుండా ఒక గొప్ప నాయకుడిగా ప్రజల మనసుల్లో చోటును సంపాదించుకున్నాడు. జగన్ నీడలో ఎవరు నిలబడ్డా "విజయం" తథ్యం అనే స్థాయికి తన పార్టీని తీసుకెళ్లాడు.

ఇది ఎవరూ వూహించని పరిణామం. ప్రతిపక్ష నాయకులు సైతం అంచనా వేయలేని ఫలితం. రాష్ట్రంలో ఏ మూల చూసినా జగన్నినాదమే. ఇప్పుడు ఆ పార్టీకి కావలసింది సమర్థులే తప్ప నాయకులు కాదు. అప్పటికే "జగన్"కి జై అన్న వారు తమ సీటును రిజర్వు చేసుకోగా జగన్ ప్రభంజనాన్ని చూసి ఆచితూచి అడుగేసిన వారికి ఇప్పుడిక పార్టీలో నోఎంట్రీ బోర్డు దర్శనమిస్తోంది. ఇప్పటికే సీమాంధ్ర ప్రాంతంలోని అన్ని సీట్లకీ అభ్యర్థులను ఖరారు చేసుకుని 2014 లేదా అంతకంటే ముందే వచ్చినా ఎన్నికలను ఎదుర్కోవడానికి "జగన్", విజయమ్మల నాయకత్వంలోని వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా వుందన్నది రాజకీయ మేధావుల అంచనా.


రాబోవు ఎన్నికలలో అఖండ విజయాన్ని సాధించడానికి చెంచల్‌గూడ జైలు గోడలు అడ్డుకాలేవు. సిబిఐ వేస్తున్న ఛార్జిషీట్లు పార్టీకి వచ్చే ఓట్లను ఆపలేవు. ఆది నుండి వై.యస్. కుటుంబానికి అండగా జగన్ నాయకత్వానికి జైకొడుతున్న యువతరానికే రానున్న ఎన్నికలలో వైకాపా పెద్దపీట వేయబోతోంది. ప్రతి జిల్లాలోనూ అన్ని నియోజకవర్గాలతో పాటు పార్లమెంటు అభ్యర్థులను కూడా ముందే నిర్ణయించి రానున్న ఎన్నికల కోసం సమాయత్తం కాబోతోంది.

సీనియారిటీ కంటే సిన్సియారిటీకే పెద్దపీట వేసి పార్టీని ముందుకు నడిపించే ప్రయత్నం చేయబోతోంది. ఎక్కడి నుండి ఎవరు అన్న లిస్టు ఇప్పటికే పార్టీ అధినాయకుడి మనసులోనూ పార్టీ శ్రేయోభిలాషుల వూహల్లోనూ చేరిపోయింది. ఇంకా చూస్తాం, ఆలోచిస్తాం అనుకునే నాయకులను ఆహ్వానించే ప్రసక్తే లేదని అర్థమైపోతోంది. వస్తేగిస్తే తెలుగుదేశంలో బలంగా వున్న నాయకులకు ఏదైనా అవకాశం వస్తుందేమో తప్ప కాంగ్రెస్ నుండి బయటకు రావాలనుకునే వారికి మాత్రం ఇక పార్టీలో నోవేకన్సీ బోర్డు తప్పక దర్శనమిస్తుంది. కాంగ్రెస్‌పార్టీ గెలుపు వూహల్లో కూడా అసాధ్యమనే మాట ఇప్పటికే రాష్ట్రంలో షికారు చేస్తుండడంతో ఇక ఆ పార్టీని కుప్పతొట్లో వేసేసిన వైకాపా తెలుగుదేశం టార్గెట్‌గా తమ పార్టీ టిక్కెట్లని అధికశాతం యువతరానికి ఇవ్వడానికి పథకరచన చేస్తోంది.

**రాబోవు ఎన్నికలలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించడానికి చెంచల్‌గూడ జైలు గోడలు అడ్డుకాలేవు. సిబిఐ వేస్తున్న ఛార్జిషీట్లు పార్టీకి వచ్చే ఓట్లను ఆపలేవు. ఆది నుండి వై.యస్. కుటుంబానికి అండగా జగన్ నాయకత్వానికి జైకొడుతున్న యువతరానికే రానున్న ఎన్నికలలో వైకాపా పెద్దపీట వేయబోతోంది. ప్రతి జిల్లాలోనూ అన్ని నియోజకవర్గాలతో పాటు పార్లమెంటు అభ్యర్థులను కూడా ముందే నిర్ణయించి రానున్న ఎన్నికల కోసం సమాయత్తం కాబోతోంది.**

## నెల్లూరు అభ్యర్థులు రెడీ

నెల్లూరుజిల్లా విషయాన్నే పరిశీలిస్తే ఇప్పటికే పార్టీ అభ్యర్థులను దాదాపు నిర్ణయించేసినట్లు సమాచారం. నెల్లూరు నగరం నుండి అనిల్‌కుమార్‌యాదవ్, నెల్లూరు రూరల్ నుండి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సర్వేపల్లి నుండి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కోవూరు నుండి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, కావలి నుండి రామిరెడ్డి ప్రతాప్, వెంకటగిరి నుండి కొమ్మి లక్ష్మయ్యనాయుడు, సూళ్లూరుపేట నుండి నెలవల సుబ్రహ్మణ్యంలు బరిలో వుండబోతున్నట్లు తెలుస్తుండగా ఆత్మకూరు, ఉదయగిరిలతో పాటు నెల్లూరు పార్లమెంటు స్థానంలో మేకపాటి కుటుంబీకులే పోటీ చేయొచ్చని సమాచారం. ఇక గూడూరు టిక్కెట్ కోసం ఒక కాంగ్రెస్‌పార్టీ నేత ఇప్పటికే ప్రయత్నాలు కొనసాగిస్తుండడంతో ఈ సీటులో మాత్రం చివరివరకూ సస్పెన్స్ కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏ నిముషం ఎన్నికలొచ్చినా వై.యస్.ఆర్. కాంగ్రెస్‌పార్టీ తరపున బరిలో దిగడానికి తమ సైన్యాన్ని సుశిక్షితులని చేసి సిద్ధంగా వుంచాడు తమ నాయకుడు. ఈ క్రమంలో ప్రస్తుతం కాంగ్రెస్‌లో మిగిలివున్న సీనియర్ నాయకులంతా రాబోయే రోజుల్లో రాజకీయ నిరుద్యోగులు కాక తప్పదని జోస్యం చెబుతున్నారు రాజకీయ విశ్లేషకులు.



## పట్టాలు సరిగా లేవు

మన దేశంలో చట్టాలు సరిగా లేవు... ఎక్కువగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు... చట్టాలను కఠినంగా అమలు చేస్తేనే నేరాలు తగ్గుతాయి...

— చెన్నూరు, దుత్తలూరు.

## ఏపీపీ జాతర

వెంకటేశ్వరస్వామి... ఏపీపీ జాతర... భక్తులకు సౌకర్యాలు కల్పించాలని...

— ...కోవూరు.

## పాలకుల మాట్లాడరా?

ఢిల్లీలో వైద్య విద్యార్థినిపై జరిగిన... 120 కోట్ల జనాభా... చట్టాలు కఠినంగా ఉండాలి...

— సిద్ధాపురం, నెల్లూరు.

## చేతగాని పాలన

రాష్ట్రంలో అసమర్థ పాలన నడుస్తోంది. కిరణ్‌కుమార్‌రెడ్డి పాలన... ముఖ్యమంత్రి... ప్రజలు కష్టాలు పడుతున్నారు...

— ...ఆత్మకూరు.

## 'ప్రభా'తం

స్త్రీ అర్ధరాత్రి ఒంటరిగా తిరిగినప్పుడే భారత దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టని బాపూజీ సెలవిచ్చారు. ఆయన కోరుకున్నట్లు మహిళ అర్ధరాత్రి నడిరోడ్డ మీద తిరగాలని కొందరు దుర్మార్గులు ఇప్పటికీ కోరుకుంటూనే వున్నారు. కాకపోతే బాపు స్త్రీస్వేచ్ఛ కోసం ఆవిధంగా వారి గురించి ఆలోచిస్తే, కాముం కళ్లకెక్కిన లోడేళ్లు మాత్రం ఇంకో కోణంలో ఆలోచిస్తున్నాయి. అర్ధరాత్రి మాట దేవుడెరుగు, పగలు రోడ్డుమీద తిరిగినా రక్షణ కరువైన రోజులివి. మహిళ గడపదాటి బయటకెళితే మళ్లీ ఇంటికొచ్చే దాకా ఇంట్లో వాళ్లు టెన్షన్ అనుభవించే కాలమిది.

స్త్రీని దేవతగా, ఆదిపరాశక్తిగా పూజించే భారత భూమిలో, అదే స్త్రీపైన జరుగుతున్న దాడులకు, వేధింపులకు, అత్యాచారాలకు హద్దే లేకుండా పోతుంది. దేశంలో ఏ మూల చూసినా అత్యాచారాలు, లైంగిక వేధింపులు, వరకట్నచావులు నిత్యకృత్యమవుతున్నాయి. వరకట్నం చావు లేకుండా, అత్యాచార సంఘటన లేకుండా దేశంలో పొద్దు పొడవడం లేదు, సూర్యుడు అస్తమించడమూ లేదు. స్కూలు కెళ్లిన పిల్లాడి తిరిగి ఇంటికొచ్చేదాకా భయం... కాలేజీకెళ్లిన కూతురుకు ఏం జరుగుతుందోననే ఆందోళన.. అరణ్యంలో వుంటాయనుకునే తోడేళ్లు, గుంటనక్కలు ఇప్పుడు జనారణ్యంలోనే వున్నాయి. అవి అమాయకపు బాలికలు, మహిళలపై పడి వారి జీవితాలతో ఆడుకుంటున్నాయి.



**భద్రతలేని బతుకులు**

స్త్రీని దేవతగా పూజించే భారతదేశంలో అదే స్త్రీ మీద అత్యాచారాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతుంది. ఢిల్లీలో వైద్య విద్యార్థినిపై అత్యాచార ఘటన యావద్దేశాన్ని నివ్వెరపోయేలా చేసింది. ...

ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో చోటుచేసుకున్న దుర్మార్గపు ఘటనపై దేశమంతటా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. సెకండ్‌షోకి సినిమాకెళ్లిన ఓ ప్రేమజంట ఇంటి కెళ్లడానికి బస్సు ఎక్కాగా, అందులో వున్న ఆరుగురు వ్యక్తులు యువకుడిపై దౌర్జన్యంచేసి, విద్యార్థినిపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అంతేకాక ఆ బాలికను బస్సులో నుండి తోసేసాడు. తీవ్రగాయాలపాలైన ఆ విద్యార్థిని చావుబ్రతుకుల మధ్య ఆసుపత్రిలో వుంది. పోలీసులు వేగంగానే ఆరుగురు నిందితులను అరెస్ట్ చేయడంతో ఒక అంకం ముగిసింది. ఈ ఆరుగురు నిందితులకు ఉరిశిక్ష విధించాలంటూ దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. దేశ రాజధానిలోనయితే పోలీసులు భాష్పవాయువు ప్రయోగించే స్థాయికి నిరసనోద్యమాలు చేరుతున్నాయి. అన్ని పార్టీలవాళ్లు, రాజకీయ నాయకులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు... ఇలా అందరూ ముక్తకంఠంతో నిందితులకు ఉరే సరి అంటున్నారు. అత్యాచారాలకు ఖచ్చితంగా ఉరిశిక్షను అమలు చేసేటట్లయితే ప్రతి జైలులోనూ రోజుకు ఒకరినైనా ఉరితీయాల్సి వుంటుంది. ముంబైదాడులతో 170మందిని పొట్టనబెట్టుకున్న అజ్మల్ అమీర్ కసబ్‌ని ఉరితీయడానికి రెండేళ్లు పట్టింది. 36కోట్లు ఖర్చుపెట్టాం. ఒక కసాయికి విధించిన ఉరిశిక్షనే అత్యంత రహస్యంగా అమలు చేసాం. చేసిన తీవ్రమైన నేరాలకు కూడా శిక్షలు అమలు చేయాలంటే తటపటాయించే మన దేశంలో రేపిస్టులకు ఉరి అన్నది అమలు జరిగేనవేనా?

సంఘటన జరిగినప్పుడు ఆందోళనలు చేయడం, ఏదన్నా కొత్త అంశం తెరకెక్కినప్పుడు పాత అంశాన్ని మరచిపోవడం మన సమాజానికి ఒక బలహీనతగా మారింది. గతంలో ఎన్నో అంశాలమీద ఉద్యమాలు జరిగాయి. అవన్నీ కూడా లక్ష్యం సాధించకముందే చల్లారాయి. అంతెందుకు... నిన్నగాక మొన్న జరిగిన అవినీతి వ్యతిరేక ఉద్యమం సంగతేంటి? అన్నాహజారే, అరవింద్ కేజ్రీవాల్ లాంటి వాళ్ల జనలోక్‌పాల్ బిల్లు కోసం ఉద్యమించారు. దేశవ్యాప్తంగా ప్రజల నుండి అనూహ్యమైన మద్దతు లభించింది. కాని అన్నాహజారే, అరవింద్ కేజ్రీవాల్‌లు చెరోదారి కావడంతో ఆ ఉద్యమం అలాగే నీరుగారిపోయింది. ఈరోజు ఢిల్లీలో ఒక విద్యార్థినిపై అత్యాచారం జరిగింది.

ఈ తరహా అత్యాచారాలు దేశంలోని ప్రతి రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఎక్కడో చోట అనునిత్యం జరుగుతూనేవున్నాయి. తీవ్రమైన అత్యాచార కేసుల్లో నిందితులకు ఉరిశిక్ష విధించే దిశగా చట్టసవరణ చేస్తామని కేంద్ర హోంమంత్రి ప్రకటించారు. చట్టాలను తీసుకురావడం కాదు. వాటిని అమలు చేయడంలోనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

ఒక మనిషి మృగంగా మారడానికి కారణాలేంటి? అనే విషయాన్ని కూడా విశ్లేషించాలి. భారతదేశం కట్టుబాట్లు, సంప్రదాయాలకు పుట్టినిల్లు లాంటిది. స్త్రీని పూజించే సంస్కృతిని మరచి స్త్రీని వ్యాపార, వాణిజ్య మార్కెట్ వస్తువుగా చూసే పాశ్చాత్య సంస్కృతిలోకి మనం పయనిస్తున్నాం. మన మీడియా, సినిమాలు కూడా పాశ్చాత్య పోకడలకు ప్రాణం పోస్తున్నాయి. పాశ్చాత్య దేశంలో ఎంత పిచ్చలవిడితనం వున్నా అక్కడ వేధింపులకు అవకాశం లేదు. ఎందుకంటే అక్కడ చట్టాలు అంత కఠినంగా వుంటాయి. కాని మన దేశంలో చట్టాలు నేరాలను నిరోధించే స్థాయిలో లేవు.

## 'అంతర్'జాతీయం

- భారత అమెరికన్ రంగస్వామి శ్రీనివాసన్ ప్రతిష్టాత్మకమైన 'నేషనల్ మెడల్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఇన్నోవేషన్' అవార్డుకు ఎంపికయ్యారు. 2013ప్రథమార్థంలో అమెరికన్ వైట్‌హౌస్‌లో జరిగే కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు.
- పాకిస్థాన్‌లోని పెషావర్‌లో 22వ తేదీ ఓ ఉగ్రవాది ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో 8మంది మరణించగా 18మంది గాయపడ్డారు.
- అమెరికా విదేశాంగమంత్రిగా జాన్‌కెర్రీని నియమించారు. ఆయనకు భారతకు మంచి మిత్రుడిగా పేరుంది.
- డిసెంబర్ 26వ తేదీన గుజరాత్ ముఖ్యమంత్రిగా మూడోసారి నరేంద్రమోడీ ప్రమాణస్వీకారం చేసారు. బీజేపీ అగ్రనేతలతో పాటు వివిధ రాజకీయపార్టీల నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే హిమాచల్‌ప్రదేశ్ సీఎంగా వీరభద్రసింగ్ ఆరవసారి 25వ తేదీన ప్రమాణస్వీకారం చేసాడు.
- ఢిల్లీ ఘటన ఓవైపు అట్టుడుకుతుండగానే జమ్మూలో మరో గ్యాంగ్‌రేప్ వెలుగుచూసింది. ఆదివారం రాత్రి జమ్మూలో ఓ మినీబస్సులో డ్రైవర్ జయానేసింగ్, అతని స్నేహితులు తన్ను తనను కిడ్నాప్‌చేసి అత్యాచారం చేసారని 38ఏళ్ల బాధితురాలు పోలీసులకు ఫిర్యాదుచేసింది.
- మహిళలపట్ల క్రూరమైన నేరాలకు పాల్పడేవారికి మరణదండనే సరైన శిక్ష అని బాంబే హైకోర్టు అభిప్రాయపడింది. మహిళలపై అరాచకాలు పెరిగిపోతున్నాయని వాటిని నివారించేందుకు కఠినశిక్షలు వుండాల్సిందేనని కోర్టు స్పష్టం చేసింది.
- మహిళలపై జరుగుతున్న నేరాల కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధానకార్యదర్శులు, డిజిపిలతో జనవరి 4వ తేదీన సమావేశం ఏర్పాటుచేయనున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి సుశీల్‌కుమార్ షిండే ప్రకటించారు.
- మంగళవారం ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. వాటికన్‌సిటీలో 16వ పోప్ బెనడిక్ట్ క్రిస్మస్ సందేశమిచ్చారు. క్రీస్తు జన్మస్థలమైన బెత్లహామ్‌లో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.
- ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో దంతెవాడ జిల్లాలోని సిఆర్‌పిఎఫ్ క్యాంపులో సోమవారం రాత్రి 111వ బెటాలియన్‌కు చెందిన దీప్‌కుమార్ తివారి అనే జవాన్ నిద్రపోతున్న సహచర సిబ్బందిపై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో నలుగురు జవాన్‌లు చనిపోయారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న తివారి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.
- మంగళవారం తమిళనాడులోని సేలం జిల్లా మేట్టూరు వద్ద టపాసుల ఫ్యాక్టరీలో పేలుడు సంభవించి 8మంది మృతి చెందారు. మరో పదమంది తీవ్రంగా గాయపడ్డారు.

## వార్త వ్యాఖ్య

వార్త :- ఏమి సాధించారని తెలుగు మహాసభలు.
– ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డి.
వ్యాఖ్య :- ఏమీ సాధించలేకపోయారు కాబట్టే ఇదన్నా సాధిద్దామని..!

వార్త :- ధ్యానంతో మానవతా విలువలు.
– హైకోర్టు న్యాయమూర్తి రమేశ్ రంగనాథన్.
వ్యాఖ్య :- అలాగయితే మన ప్రజాప్రతినిధులందరికీ ధ్యానంలో శిక్షణనివ్వాలి.

వార్త :- నగదుబదిలీ ఓ అద్భుతం. – కేంద్ర ఆర్థికమంత్రి చిదంబరం.
వ్యాఖ్య :- మీ కాళ్ల మీరే ఒత్తుకున్నంత చీప్‌గా లేదూ..!

వార్త :- స్వాతంత్ర్యం వుందని అర్ధరాత్రి తిరుగుతారా?
– ఢిల్లీ రేప్ ఘటనపై బొత్స.
వ్యాఖ్య :- దేవుళ్లు మీ ఫోటో పెట్టుకుని పూజిస్తారు.

వార్త :- కాంగ్రెస్ కొమ్ముగాస్తే పదవిపెట్టం.
– పోలీసు అధికారులకు చంద్రబాబు హెచ్చరిక.
వ్యాఖ్య :- తిరిగి ప్రమోషన్‌ఇస్తారా?

వార్త :- రేపిస్టులను ఎన్‌కౌంటర్ చేయాలి. – సీపీఐ నారాయణ.
వ్యాఖ్య :- ఏకెసవ్రణుతు ఎంత సులభంగా చెప్పేసారు.

వార్త :- త్వరలో వైన్స్ బారులు. – భార్యల వెంపుకు త్రిపురాల కసరత్తు.
వ్యాఖ్య :- నిండా మునిగాక ఆనాటికి వచ్చేసుందు... కానియండి!

వార్త :- పీవీకి భారతరత్న ఇవ్వాలి. – మంత్రి శ్రీధర్‌బాబు.
వ్యాఖ్య :- ఆయన మృతదేహాన్ని ఢిల్లీలో వుంచని మీ ప్రభుత్వం భారతరత్న కూడా ఇస్తుందా?

వార్త :- తెలుగుజాతి ఔన్నత్యాన్ని చాటుదాం. – ముఖ్యమంత్రి.
వ్యాఖ్య :- అందు కోసం మీరు ముందుగా తెలుగు నేర్చుకోవాలి.

వార్త :- ఎన్టీఆర్ భవన్‌లో వాస్తు మార్పులు.
వ్యాఖ్య :- వాస్తవంలో లేనిది వాస్తులో వస్తుందా?

వార్త :- రాష్ట్రం సమైక్యంగానే వుండాలి. – ఎమ్మెల్సీ జయప్రకాశ్‌రెడ్డి.
వ్యాఖ్య :- మీలాగా అందరూ ఆలోచించివుంటే రాష్ట్రం ఇలా ఎందుకవుతుంది.

వార్త :- 9నిత్యావసర సరుకులు రూ. 190కే! – ఉగాది నుండి అమలు.
వ్యాఖ్య :- సరిహద్దుల వాటికు బడి పూతపన్నమాట!

PDF Compressor Free Version



● జగనన్న కోసం...

# కోటి సంతకాల సేకరణ



వైయస్సార్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.యస్.జగన్మోహన్‌రెడ్డిని జైలు నుండి విడుదల చేయాలని కోరుతూ వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డా॥ పి.అనిల్‌కుమార్‌యాదవ్ నాయకత్వంలో సోమవారం గాంధీబొమ్మ సెంటర్‌లో 'జగనన్న కోసం జనం సంతకం' అనే నినాదంతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్‌పార్టీ జిల్లా కన్వీనర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నాయకులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దివంగత మహానేత డా॥ వై.యస్.ఆర్. కుమారుడు వై.యస్.జగన్మోహన్‌రెడ్డి నాయకత్వం కోసం ఈ రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో కాంగ్రెస్‌పార్టీ జనంకు జగనన్నని దూరం చేసిందన్నారు. వై.యస్.జగన్‌కు వస్తున్న ప్రజాదరణను చూసిన కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐని ఒక అస్త్రంలా వాడుకొంటూ వై.యస్.జగన్‌ని 200రోజులకు పైగా జైలులో పెట్టడానికి నిరసనగా కోటి సంతకాల పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు.


అనిల్‌కుమార్ యాదవ్, కోటంరెడ్డిలు మాట్లాడుతూ దివంగత మహానేత డా॥ వై.యస్.రాజశేఖరరెడ్డి రెక్కల కష్టంతో అధికారంలోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహానేత మరణం తర్వాత వై.యస్.కుటుంబంపై అనేకరకాలుగా కక్ష సాధింపులకు పాల్పడుతూ వై.యస్.జగన్‌కి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక తెలుగు దేశంపార్టీతో కుమ్మక్కై సిబిఐని అడ్డం పెట్టుకుని జగన్మోహన్‌రెడ్డిపై అక్రమకేసులు బనాయించి 200రోజులుపైగా జైలులో నిర్బంధించిందన్నారు. పై కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ముక్కాల ద్వారకానాథ్, రూప్‌కుమార్‌యాదవ్, సంక్రాంతి కళ్యాణ్, తాటి వెంకటేశ్వర్లు, లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మునీర్ సిద్ధిక్, లెక్కల వెంకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "విశేషస్పందన"

ఈ కోటి సంతకాల కార్యక్రమానికి ప్రజల నుండి విశేషస్పందన కనిపిస్తుంది. రానున్న రోజుల్లో వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ మ్రోగించనున్న విజయఢంకాకి ఈ సంతకాల ఉద్యమం ఒక సూచికలా కనిపించబోతోందన్న మాట ప్రజలలో వినిపిస్తోంది. సామాన్యుడి నుండి మేధావుల వరకూ అందరూ ఏకకంఠంతో "జగన్" అరెస్టును తప్పుపడుతున్నారు. వైకాపా చేపట్టిన ఈ కోటి సంతకాల కార్యక్రమానికి స్వచ్ఛందంగా తమ సంతకం ద్వారా మద్దతు పలకడం విశేషం.

ఈ కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్ళి "రాజన్న" బిడ్డ "జగనన్న"కు ప్రజలలో ముఖ్యంగా మహిళలలో వున్న ప్రేమ ఆదరణ అటు ప్రతి పక్షాలకు ఇటు ప్రత్యర్థులకు స్పష్టంగా తెలియజేయాలనే లక్ష్యంతో వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ తమ కార్యకర్తలను సమాయత్తం చేసింది. ఫలితం వారాశించిన దానికంటే ఎక్కువగా వుండడంతో పార్టీ కార్యక్రమాల పట్ల వారిలో ఉత్సాహం రెట్టింపవుతోంది.

# భద్రతకు భరోసా లేదు



దేశంలో మహిళల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని రాజ్యసభసభ్యులు, బీజేపీ అగ్రనాయకులు యం.వెంకయ్యనాయుడు ఆవేదన వ్యక్తం చేసారు. ఆదివారం నెల్లూరులోని తన ఇంట్లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలపై అత్యాచారాలు రోజురోజుకీ పెరిగిపోతున్నా, వాటిని అరికట్టడానికి కఠినచర్యలను తీసుకురావడంలో కేంద్రప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఢిల్లీలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. ఢిల్లీలో ఒక వైద్యవిద్యార్థినిపై అత్యాచారం జరిగి వారంరోజులైంది. నిందితులను పట్టుకున్నా కూడా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. రేపిస్టులకు మరణదండనే సరైన శిక్ష. భారతదేశ ప్రజలంతా దీనిని సమర్థిస్తున్నారు. గత ఏడాది కాలంలో 95వేల అత్యాచార కేసులు నమోదుకాగా, వాటిలో 15,427కేసులలో మాత్రమే విచారణ పూర్తయ్యింది. వీటిలోనూ నాలుగువేల కేసుల్లోనే శిక్షలుపడ్డాయి. 11వేల కేసుల్లో నిందితులు తప్పించుకున్నారు. మిగిలిన 80వేల కేసులు విచారణకు కూడా నోచుకోలేదు. ఏదేమైనా మహిళలపై అఘాయిత్యాలను అరికట్టడానికి కఠినశిక్షలను మాత్రం అమలులోకి తీసుకురావాల్సివుంది. లేకుంటే ప్రజలలో ప్రజాస్వామ్యం, పార్లమెంటరీ వ్యవస్థపైనే నమ్మకం పోతుందని ఆయన అన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు తక్షణం స్పందించి చర్యలు తీసుకునే గుణం యూపిఏ ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఆయన విమర్శించారు.

ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్నాటి ఆంజనేయరెడ్డి కూడా పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన ఉపాధ్యాయులు

ఈ డి.ఇ.ఓ మాకొద్దంటూ ఉపాధ్యాయులు మరోసారి నినదించారు. అవినీతి డిఇఓను సాగనంపాలంటూ ఆందోళనకు దిగారు. డిఇఓ రామలింగం అవినీతి నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ సోమవారం నెల్లూరులోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ పోరాటసమితి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. విద్యాశాఖ ఉద్యోగులను లోపలకు వెళ్లకుండా ఉపాధ్యాయులు అడ్డుకోగా, పోలీసులు రంగప్రవేశం చేసి ఉపాధ్యాయులను అరెస్ట్ చేసారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించకుండా డీఎస్సీ-2012 నియామకాలు చేపడితే అడ్డుకుంటామని ఆందోళనకు నాయకత్వం వహించిన ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం హెచ్చరించారు. డీఎస్సీ నియామకాలు చేపడితే ఎన్నోఏళ్ల నుండి పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులు తమ సీనియార్టీని కోల్పోతారన్నారు. విద్యాశాఖలో రాష్ట్రమంతా ఒక విధానాన్ని అవలంబిస్తుంటే ఈ జిల్లాలో మాత్రం అందుకు విరుద్ధంగా చేస్తున్నారని దుయ్యబట్టారు.



PDF Compressor Free Version



# ఏ.వి.రామారావుకు "ఎల్లాప్రగడ" అవార్డ్



ప్రపంచ ప్రఖ్యాత 'మందుల మాంత్రికుడు' డా॥ఎల్లా ప్రగడ సుబ్బారావు పేరిట నెల్లూరులోని డా॥ఎల్లా ప్రగడ సుబ్బారావు ఫౌండేషన్ ఏటా అందించే డా॥ఎల్లా ప్రగడ సుబ్బారావు అవార్డుకు హైదరాబాద్‌లోని అవ్రా లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డాక్టర్ ఏ.వి.రామారావును ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ ఛైర్మన్ ప్రఖ్యాత శాస్త్రవేత్త డా॥ఎ.జగదీష్ తెలిపారు.

డా॥ రామారావు కెమికల్ టెక్నాలజీలో బొంబే యూనివర్శిటీ నుండి 1960లో డిగ్రీచేశారు. 1964లో పూనే నుండి పి.హెచ్.డి ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొఫెసర్ కె.వెంకటరామన్ అధ్వర్యంలో చేశారు. 1975-76లో పోస్ట్ డాక్టరల్ అమెరికాలోని హార్వర్డ్ యూనివర్శిటీలో నోబెల్ లారేట్ ఇ.జె.కోరెతో పనిచేశారు. ఈ కాలంలో ఆయన "సింథసెస్ ఆఫ్ కాంప్లెక్స్ నాచురల్ ప్రొడక్ట్స్ విత్ బయోలాజికల్ ఆక్టివిటీ'లో పలు పరిశోధనలు చేశారు స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత పూనేలోని నేషనల్ కెమికల్ లాబొరేటరీలో చేరారు. తదుపరి హైదరాబాద్‌లోని అప్పటి రీజినల్ రీసెర్చ్ లేబరేటరీ(ఇప్పటి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ)కి డైరెక్టుగా పనిచేశారు.

డా॥రామారావు అంతర్జాతీయ, జాతీయ వైజ్ఞానిక పత్రికలలో 260 వ్యాసాలు వ్రాశారు. వీరి పేరుతో 30పేటెంట్లు ఉన్నాయి. డా॥రామారావు ఆధ్వర్యంలో 109మంది శాస్త్రవేత్తలు డాక్టరేట్ పొందారు. వీరు రూపొందించిన 50డ్రగ్స్ ఫార్మా ఇండస్ట్రీ ద్వారా లభిస్తున్నాయి. ఐ.ఐ.సి.టి నుండి రిటైరైన అనంతరం హైదరాబాద్‌లో డాక్టర్ రామారావు 'అవ్రా' లేబరేటరీస్'ను నెలకొల్పారు. వీరు ప్రస్తుతం క్యాన్సర్ నివారణకు డ్రగ్స్ రూపొందించడంలో రీసెర్చ్‌చేస్తున్నారు. డాక్టర్ రామారావు ఇప్పటికే పద్మశ్రీ, ఫిక్కి, వాస్విక్ మొదలైన అవార్డులందుకున్నారు. ఈయన స్వస్థలం గుంటూరు. ఇక డా॥ ఎల్లాప్రగడ సుబ్బారావు గురించి చెప్పాలంటే ఈయన 1930లో ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్శిటీ నుండి పి.హెచ్.డి పొందారు. వీరి ప్రతిభను గుర్తించి అమెరికాలోని లెడర్లీ లాబొరేటరీ ఈయనను డైరెక్టర్‌గా నియమించింది. వీరి ఆధ్వర్యంలో 400మంది అమెరికన్లు పరిశోధనలు చేసేవారు. డా॥సుబ్బారావు రూపొందించినన్ని మందులు ప్రపంచంలో ఏ ఒక్క శాస్త్రవేత్త చేసి వుండరు. ఫైలేరియాకు హెట్రోజన్, క్షయ వ్యాధికి ఇనోనెక్స్, పిల్లల్లోని బ్లడ్ క్యాన్సర్‌కు మెథోట్రెక్సేట్, ఆరోమైసిన్, కలరా, టైఫాయిడ్, ప్లేగ్ నివారణకు టెట్రాసైక్లిన్, స్ప్రూ నివారణకు ఫోలిక్ ఆసిడ్ మొదలైనవి డాక్టర్ సుబ్బారావు సృష్టే. డాక్టర్ సుబ్బారావు గౌరవార్థం లెడర్లీ రూపొందించిన డ్రగ్ పేరును 'సుబామైసిన్'గా పేరుపెట్టారు. 1895లో జన్మించిన ఎల్లాప్రగడ 1948 ఆగస్ట్ 9న కాలంచేశారు. తెలుగుజాతి గర్వించదగ్గ శాస్త్రవేత్త డా॥సుబ్బారావు.

ఈ మహామేధావి పేర అందించే ఈ అవార్డును జనవరి 12, 2013న నెల్లూరు హోటల్ శివం ఇంటర్నేషనల్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఎ.వి.రామారావుకి అందజేస్తారు.

# శ్రీమహాలక్ష్మి చిట్స్ ప్రారంభం



చిట్స్ డిప్ నిర్వహిస్తున్న వి.హాజరత్‌బాబు, తోట మనోహర్

నెల్లూరు విజయ మహల్ సెంటర్‌లో శ్రీ మహాలక్ష్మి చిట్స్ నూతన కార్యాలయాన్ని బుధవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ వేమారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులకు ధీటుగా చిట్ కంపెనీలు వినియోగదారులకు సేవలందించాలన్నారు. ఈ సంస్థ యజమాని చాకిరాల శేషయ్య (శక్తి శేషయ్య)ను ఆయన అభినందిస్తూ కళ్యాణ మండపాలు, ప్రొవిజన్స్, లాకర్స్, ఫైనాన్స్ వంటి ప్రజాసౌకర్యాల వ్యాపారాలను నిర్వహిస్తూ, ఈరోజు ప్రజల నమ్మకాన్ని మరింత పెంచుకునేలా చిట్స్ కంపెనీ ప్రారంభించడం శుభపరిణామమన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మురళీకృష్ణ హోటల్స్ అధినేతలు గ్రోసు గోపాలయ్య, వీరిశెట్టి హాజరత్‌బాబు, రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ సి.కొండలరావు, డాక్టర్ పి.మాధవ్, డాక్టర్ హరిశ్చంద్రారెడ్డి, లక్ష్మీ స్కాన్ సుబ్బారావు, పసుపులేటి రామ్మూర్తి, బి.వి.నరసింహం, కళాంజలి అనంత్, మయూరి సుబ్బారావు, డాక్టర్ శ్రీధర్‌రావు, జి.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్భాటం జాస్తి

(మొదటిపేజీ తరువాయి)


వున్న వాళ్లకు కూడా పండితులుగా పీట వేసి, తెలుగుభాషలో నిష్ణాగరిష్ఠులను మాత్రం అసలు పట్టించుకోనే లేదు. ప్రభుత్వం సైతం రాజకీయాలకతీతంగా నిర్వహించాల్సిన ఈ కార్యక్రమాన్ని రాజకీయ రాద్ధాంతం చేసి పెట్టింది. తెలుగు మహాసభలు ప్రారంభమైనరోజే నిరసనలు రేగడానికి ఆస్కారమిచ్చింది.

చిత్తశుద్ధి లేకుండా నిర్వహించిన ఈ సభలలో తెలుగుభాషకు ఏ మాత్రం వెలుగు చేకూరుతుందో, ఎంతవరకు ఉద్ధరించబడుతుందో చూడాలి.

## "వన్డే"రెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

క్రీజ్‌లోకి వస్తున్నాడంటే బౌలర్లకు ముచ్చెమటలు పట్టాల్సిందే! వన్డే చరిత్రలోని ప్రతి రికార్డు కూడా సచిన్ ముందు దాసోహమయ్యాయి. క్రికెట్ చరిత్రలో వంద సెంచరీల ఘనత అతనిదే! భవిష్యత్‌లో సాధ్యంకానిదంటూ ఏదీ వుండదు. కాని ఈ వంద సెంచరీల రికార్డును బద్దలు కొట్టాలంటే కాలంలో ఇంకెన్ని సెంచరీలు దాటాలో? వన్డేల్లో, టెస్టుల్లో అత్యధిక పరుగులు అతనివే! వన్డేల్లో తొలి డబుల్ సెంచరీ సాధించిన క్రికెటర్ అతడే! ఆరు ప్రపంచకప్‌లు ఆడిన ఘనత అతనిదే! వన్డేలలో అత్యధిక మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డులు, ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు... ఇలా క్రికెట్‌లో ఎన్ని రికార్డులు వుంటాయో అవన్నీ సచిన్ ద్వారానే వెలుగులోకి వచ్చాయి. రికార్డుల రారాజు వన్డే ఆటకు టాటా చెప్పాడు. ఇక వన్డేలు నిస్సారంగా రంజుగా వుండవేమో!



PDF Compressor Free Version




## పేదల నేస్తం.. ఆదుకునే హస్తం
# కిరణ్ అస్తమయం

అయన ఆలోచనలు ఎన్నో ప్రాణాలు నిలిపాయి... ఎన్నో గుండెలకు ఊపిరి పోసాయి... మరెన్నో కుటుంబాలలో ఆరిపోతున్న దీపాలను వెలిగించాయి. రాష్ట్రంలో ఎన్నో లక్షల కుటుంబాలలో వైద్యపరంగా వెలుగులు నింపి, లక్షలాది గుండెలకు అండగా నిలిచిన ఆ మానవతా మూర్తి ప్రాణాన్ని మాత్రం ఏ శక్తీ నిలపలేక పోయింది.

వై.యస్. బ్రాండ్ ఆరోగ్యశ్రీ పథక రూపశిల్పి, సీఎం సహాయనిధి ద్వారా ఎందరికో బాసటగా నిలిచిన మంచి వ్యక్తి, అంతకంటే కూడా మానవత్వమున్న మంచి అధికారి పాలిచెర్ల రవికిరణ్‌కుమార్ రెడ్డి(53), మంగళవారం 25వ తేదీ అర్ధ రాత్రి కన్నుమూసారు. గత కొంతకాలంగా ఆయన లివర్ క్యాన్సర్‌తో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఆయనకు భార్య, కుమార్తె వున్నారు. 'కిరణ్'గానే ఆయన అందరికీ సుపరిచితుడు.

కిరణ్‌కుమార్‌రెడ్డి సి.ఏ వరకు చది వారు. బ్యాంకు ఉద్యోగిగా మొదలుపెట్టి అంచెలంచెలుగా ఎదిగారు. నమ్మకానికి మారుపేరైన ఆయనను 2004లో దివంగతనేత వై.యస్.రాజశేఖరరెడ్డి తన వ్యక్తిగత కార్యదర్శిగా మలచుకున్నారు. కిరణ్ కుమార్ ఆలోచనానరళిని గుర్తించిన వై.యస్. ఆయన అభిప్రాయాలకు చాలా విలువ ఇచ్చే వాళ్ళు. సీఎంగా వై.యస్. దినచర్య సీఎం రిలీఫ్‌ఫండ్ కోసం వచ్చిన బాధితులను పరామర్శించడంతో వారికి తగిన సాయం చేయడంతో మొదలై, రాత్రి సీఎం రిలీఫ్‌ఫండ్ ఫైళ్లను క్లియర్ చేయడంతో ముగిసేది. వై.యస్. ప్రతిరోజు ఉదయం 8.30గంటల నుండి గంటపాటు గ్యాలరీలో కొచ్చి వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలను కలుసుకుని వారి అర్జీలు స్వీకరించేవాళ్ళు. గుండెజబ్బులతో సీఎం సహాయనిధి కోసం వచ్చినవాళ్లకు వారి



వైద్యఖర్చులకు 2లక్షలు అవసరమైతే వెంటనే లక్ష రూపాయలు మంజూరు చేసేవారు. ఈ సందర్భంలో కొందరు... అయ్యా ఛార్జీలకు కూడా డబ్బులు లేవయ్యా అనేవాళ్లు. ఇలాంటి వారిని చూసి వై.యస్, కిరణ్‌ల మనసులు కరిగాయి. ఇలాంటి వెతలను తప్పించాలనే ఉద్దేశ్యంతో ఇన్సూరెన్స్ కంపెనీల సహకారంతో కిరణ్ ఆరోగ్యశ్రీ పథకానికి రూపకల్పన చేస్తే, వై.యస్. దానికి ఆచరణ రూపమిచ్చారు. తర్వాత ఆ పథకం రాష్ట్రంలో ఎంతోమంది ప్రాణాలను కాపాడడమే గాక, దేశంలోనే ఒక ఆదర్శవంతమైన కార్యక్రమంలా నిలిచింది. 104, 108పథకాల రూపకల్పనలో కూడా కిరణ్ పాత్ర వుంది. రైతుల శ్రేయస్సును దృష్టిలో వుంచుకుని ఆయన 'హరితశ్రీ' పథకాన్ని రూపొందించారు. అయితే వై.యస్. మరణంతో అది ఆచరణ రూపం దాల్చలేదు. వై.యస్.ను అమితంగా అభిమానించే కిరణ్ ఆయనతో తనకున్న అనుబంధంపై ఒక పుస్తకం రాయాలనుకున్నారు. కాని ఆ ఆశ నెరవేరకుండానే ఆయన కన్ను మూసారు. తన అభిమాన నేత వై.యస్. చెంతకు చేరారు. ఒక మంచి అధికారిని, అంతకంటే కూడా మానవతావాదిని ఈ రాష్ట్రం కోల్పోయింది. ఆయన మృతికి 'లాయర్' ప్రగాఢ సంతాపం తెలుపుతోంది.

**కిరణ్ మన నెల్లూరు వాసే...** కిరణ్‌ది నెల్లూరుజిల్లా దామరమడుగు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా వున్న రోజులలో దామరమడుగు నుండి ఎవ్వరు వెళ్లినా తన స్వగ్రామానికి తానేమైనా సహాయపడగలిగితే చెప్పమని అడిగేవాడట. అంతేకాకుండా నెల్లూరుజిల్లాను రాజశేఖరరెడ్డి దత్తత తీసుకున్నాడని, దామరమడుగులో అభివృద్ధి కార్యక్రమాలు కావాలంటే ఆయనతో చెప్పి చేయిస్తాననడమే కాకుండా గ్రామంలో పలు ప్రాజెక్టులు కార్యరూపం దాల్చడానికి కూడా కారణభూతుడయ్యాడని ఆ గ్రామస్తులు చెప్తారు. వై.యస్. నెల్లూరుకు వచ్చేటప్పుడు మాత్రం కిరణ్ కూడా తప్పకుండా ఆయనతో వచ్చేవాడు. నెల్లూరుతో కిరణ్‌ది విడదీయలేని బంధం.

## అవోపా క్యాలెండర్ ఆవిష్కరణ



ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2013 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఈ నెల 23వ తేదీ నెల్లూరులోని హోటల్ అభిరాం నందు ఏపిఎస్‌ఆర్టీసీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ కె.వి.లక్ష్మీనారాయణ, అవోపా మాజీఅధ్యక్షులు వై.జగన్నాథంశెట్టిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎం.పి.అంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎన్.కృష్ణకుమార్, కోశాధికారి ఎస్.వెంకయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు వి.సాయిసువర్ణ, ఎం.జ్యోతి, శేగు షణ్ముగరావు, మంచికంటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కళాంజలి అవార్డ్స్

నెల్లూరు టౌన్‌హాలులో ఈనెల 29న బీద రమణయ్య స్మారకసాహితీ అవార్డు -2012 ప్రదానోత్సవం కళాంజలి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతుంది. "ఓనమాలు" సినిమా మాటల రచయిత, సాహితీవేత్త కావలి పట్టణానికి చెందిన ఖదీర్‌బాబుకు ఈ అవార్డును బహూకరిస్తున్నారు. ఈ సందర్భంగా కళాంజలి సాంస్కృతిక సంస్థ సంగీతంలో, నాటకరంగంలో, క్రీడారంగంలో ప్రావీణ్యత సాధించిన వీణా విద్వాంసులు పి.హేమలక్ష్మి, రంగస్థల, సినీ నటులు దువ్వూరు బెనర్జీ, ఫుట్‌బాల్ క్రీడాకారులు వీరిశెట్టి వెంకటకృష్ణమూర్తిలకు ప్రత్యేక అవార్డులు ప్రదానం చేయడం మరొక విశేషం. కార్యక్రమంలో ముందుగా బాలగాయకులు సాయిదేవ హర్ష, నాదప్రియ, శ్రీకళ, అనూష, రాజలక్ష్మిలచే సినీసంగీత విభావరి జరుగుతుంది. రసజ్ఞులందరికీ కళాంజలి సాంస్కృతిక సంస్థ తరపున అనంత్ తదితరులు ఆహ్వానం పలుకుతున్నారు.

## మార్మోగిన సమైక్యవాణి





సభలో పాల్గొన్న లగడపాటి, కావూరు, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి తదితరులు

బుధవారం నెల్లూరు పురమందిరంలో సమైక్యాంధ్ర విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో సమైక్యాంధ్ర చైతన్య సభ జరిగింది. ముఖ్యఅతిథులుగా ఏలూరు ఎంపీ కావూరి సాంబశివరావు, విజయవాడ ఎంపీ లగడపాటి రాజగోపాల్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కావూరి మాట్లాడుతూ రాజకీయ స్వార్థంతోనే తెలంగాణ ఉద్యమం పుట్టిందన్నారు. ఏ సిద్ధాంత ప్రాతిపదికన తెలంగాణ అడుగుతున్నారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లగడపాటి మాట్లాడుతూ రాష్ట్రాన్ని ముక్కలు చేయడం ఎవరితరం కాదన్నారు. ఇందిరా గాంధీ, ఎన్టీఆర్, వై.యస్.రాజశేఖరరెడ్డి సమైక్యాంధ్రకు మద్దతుగా నిలిచారన్నారు. ఈ సభలో ఇంకా రాజకీయ జేఏసీ కన్వీనర్ నరసింహారావు, నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, డీసీసీ ఇన్‌ఛార్జ్ అధ్యక్షులు చాట్ల నరసింహారావు, విద్యార్థి జేఏసీ నాయకులు కృష్ణయాదవ్, జగదీష్, జగన్, ఆనం రంగమయూర్‌రెడ్డి, చైతన్య, ఆదిత్యసాయి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

• పరస్పర సహకారం

## దేశం - కాంగీ దోస్తీ..
# వైయస్సార్‌తో కుస్తీ!

రాష్ట్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు జగన్ ఫోబియా బలంగా పట్టుకుంది. జగన్‌ను ఎదుర్కొనే లక్ష్యంతో ఆ రెండు పార్టీలు జాతివైరాలను సైతం మరచిపోయి పనిచేస్తుండడం చూస్తూనే వున్నాం. ఇటీవల జరిగిన ఉపఎన్నికలలో కూడా పలు స్థానాలలో ఒకరికొకరు సహకరించుకున్నారు. జగన్ ఫోబియాతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోకుండా తెలుగుదేశం కాపాడుకుంటూ వస్తుంది.

ఈ పరస్పర సహకారమే రేపటి సహకార ఎన్నికలలోనూ కనిపించబోతుంది. సహకార ఎన్నికలు రాజకీయ పార్టీల గుర్తులు మీద జరగవు. కాబట్టి కాంగ్రెస్, తెలుగుదేశంపార్టీల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్‌కు అవకాశాలెక్కువ. జిల్లాలో 99సహకార సంఘాలకు వైయస్సార్ కాంగ్రెస్ సొంతంగా అభ్యర్థులను నిలబెట్టబోతుంది. కాని కాంగ్రెస్, తెలుగుదేశంలు మాత్రం 99సంఘాలకు అభ్యర్థుల ఎంపికలో ఒక లోపాయికారి ఒప్పందానికి వస్తున్నట్లు తెలుస్తుంది. అన్ని సొసైటీలలోనూ డైరక్టర్ల స్థానాలకు ఉమ్మడిగానే అభ్యర్థులను నిలబెడుతున్నారు. ఒకచోట కాంగ్రెస్ అభ్యర్థిని అధ్యక్షుడిగా ప్రతిపాదిస్తే మరోచోట తెలుగుదేశం అభ్యర్థికి అధ్యక్షుడిగా అవకాశం కల్పిస్తున్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఇప్పటికే రెండు పార్టీల మధ్య ఈ విధంగా మ్యాచ్ ఫిక్సింగ్ కుదిరినట్లు తెలుస్తుంది. ఇదే పాలసీ జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలలో కూడా అమలు కాబోతోంది.

**కాలధర్మం**

## అల్లూరి ఆదిశేషారెడ్డి



గూడూరుకు చెందిన పారిశ్రామికవేత్త అల్లూరి ఆదిశేషారెడ్డి(96) సోమవారం రాత్రి నెల్లూరు బొల్లినేని హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. గూడూరులో ఈయన పేరుతో 1985లో లక్ష రూపాయల విరాళం ఇచ్చి ఆదిశేషారెడ్డి స్టేడియాన్ని నిర్మించారు. అదే విధంగా 2005లో రోటరీ వెల్ఫేర్ ద్వారా 70మంది వృద్ధులకు ప్రతి నెల ఫలసరుకులను అందిస్తున్నారు. రోటరీ భవనాన్ని నిర్మించి ఎంతోమంది పేద విద్యార్థులకు వడ్డీలేని రుణాలను అందిస్తున్నారు. ఆదిశేషారెడ్డి మృతి పట్ల రోటరీక్లబ్ అధ్యక్షురాలు కె.మెహర్మణి, గూడూరు క్రికెట్ అధ్యక్షులు కె.మునిగిరీష్, సబ్‌కలెక్టర్ జె.నివాస్, వైకాపా నేత ఎల్లసిరి గోపాలరెడ్డి, గూడూరు ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాద్‌రావు ఇతర ప్రముఖులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.




PDF Compressor Free Version



# నెల్లూరు కబుర్లు



## మానవత్వానికి నిలువెత్తు సంతకం
# వేమిరెడ్డి దాతృత్వం

మనిషి ఆర్థికంగా, వ్యాపారవృత్తి, హోదాపరంగా ఎంత ఎత్తుకయినా ఎదగొచ్చు... ఆ మనిషిలో మానవత్వం అదే స్థాయిలో వున్నప్పుడే అతను సాధించిన విజయాలకు అర్థం వుంటుంది. తాను సంపాదించిన ధనం పదిమందికి ఉపయోగపడాలనే తత్వమున్న మానవతా శక్తి, మంచి వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి. జిల్లాలో ఆయన చేసిన సేవాకార్యక్రమాలు, ఇచ్చిన విరాళాలు చెప్పాలంటే చాంతాడవుతుంది. మంచికి, మానవత్వానికి పర్యాయపదంగా నిలిచే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మరోసారి తన హృదయ వైశాల్యాన్ని చాటుకున్నారు. కాలేయవ్యాధితో బాధపడుతున్న ఓ నిరుపేద ఉపాధ్యాయుడి వైద్యచికిత్సల కోసం లక్షరూపాయలను విరాళంగా అందజేశారు. ఇందుకూరుపేట మండలం జగదేవిపేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎ.రమణయ్య కొంతకాలంగా కాలేయవ్యాధితో బాధపడుతున్నాడు. అత్యవసరంగా చికిత్స చేసుకోవాల్సిరావడం, అందుకు ఖర్చు ఎక్కువ కావడంతో ఆదుకునే వారి కోసం ఎదురు చూసారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రూపంలో ఆపన్నహస్తం ఆయనకు అండగా నిలిచింది. వేమిరెడ్డి మానవతా దృక్పథానికి బాధిత కుటుంబసభ్యులు, తోటి ఉపాధ్యాయులతో పాటు ప్రతిఒక్కరూ సెల్యూట్ చేస్తున్నారు.



డిసెంబర్ 24వ తేదీ చెన్నైలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ కె.రోశయ్యను మురళీకృష్ణ హోటల్స్ అధినేత వి.హజరత్‌బాబు, డాక్టర్ బెగోరె అవార్డు కమిటీ కార్యదర్శి బి.వి.నరసింహంలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఉత్తమ ఆతిథ్యం అందిస్తున్నందుకు గాను హజరత్‌బాబును రోశయ్య ఘనంగా సత్కరించారు.

## ఇరుకళలమ్మ హుండీ లెక్కింపు



నెల్లూరు మూలాపేటలోని స్వర్ణాలచెరువు ఒడ్డున వెలసివున్న సింహపురి గ్రామ దేవత ఇరుకళల పరమేశ్వరి ఆలయంలో ఈనెల 22వ హుండీ లెక్కింపు జరిగింది. మూడ్నెళ్ల పదిహేనురోజులకు లెక్కించగా హుండీ రాబడి 3,33,818రూపాయలు వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎ.వి.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ పి.శైలేంద్ర కుమార్ పర్యవేక్షణలో దేవస్థానం మాజీ ఛైర్మెన్ సూరిశెట్టి నరేంద్ర, ధర్మకర్తల మండలి మాజీసభ్యులు పేట మాధవయ్య ఆచారి, కుమార్ హరికుమార్, రావూరి కృష్ణసుధ, పిడతల రామచంద్రప్రసాద్, అర్చకులు పి.చంద్రశేఖర్‌లు లెక్కింపులో పాల్గొన్నారు.

## ముచ్చుకాయల రవికి డాక్టరేట్



కోట మండలం సూరిశెట్టి పాళెం గ్రామానికి చెందిన ముచ్చుకాయల రవికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర విభాగంలో డాక్టరేట్ ప్రధానం చేసింది. ఎస్వీ యూనివర్శిటీ కళాశాల ఫిజిక్స్ విభాగం విశ్రాంత ఆచార్యులు వి.వి.నరసింహారావు పర్యవేక్షణలో పాలియర్ ఎలక్ట్రొలైటర్స్ ఫర్‌సాలిడ్ స్టేట్ బ్యాటరీ అప్లికేషన్స్ అంశంపై రవి పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. ఆయన ప్రతిభతో పరిశోధనాకాలంలోనే యుజిసి నుంచి బిఎస్సార్ ఫెలోషిప్‌ను అందుకోవడం విశేషం. రవికి "లాయర్" శుభాభినందనలు.

## గణిత అకాడమి పరీక్షలో...
# రత్నం ఒలింపియాడ్ ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ అధ్యాపక సిబ్బంది

నవంబర్ 25న రామానుజన్ మ్యాథమాటిక్స్ వారి ఆధ్వర్యంలో ..గిన 23వ జాతీయ మ్యాథమాటిక్స్ టాలెంట్ సర్చ్ పోటీలో సరస్వతీనగర్ రత్నం ఒలింపియాడ్ విద్యార్థులు జిల్లాలో తమ విజయ పరంపరను కొనసాగించారు. ఈ పరీక్షలో జిల్లా స్థాయిలో 6వ తరగతి నుండి బి.వి.ప్రవీణ్ మొదటి స్థానం, ఎన్.నాగజితేంద్ర, డి.అమృత ద్వితీయస్థానం, 7వ తరగతి నుండి డి.జి.వి.రిత్విక్ మొదటి స్థానం, జి.యస్.ఆర్.కుమార్ ద్వితీయ స్థానం, 8వ తరగతి నుండి యం.వి.యస్.అభిషేక్ మొదటి స్థానం, 9వ తరగతి నుండి సి.హెచ్.అభిషేక్ మొదటి స్థానం, 10వ తరగతి నుండి బి.బాలసుదీప్ మొదటి స్థానం, కె.వి.భార్గవి ద్వితీయస్థానం సాధించారు.

ఈ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులను డైరెక్టర్స్ డా॥ కె.కృష్ణకిషోర్, వాసంతి కృష్ణకిషోర్‌లు అభినందించారు. అన్ని రంగాలలో రాణిస్తూ గణితంలో అన్ని తరగతులలో జిల్లాలో మొదటి, రెండు స్థానాలను సాధించిన తమ విద్యార్థులను చూస్తే గర్వంగా వుందని తెలియజేసారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన విద్యార్థులను గణిత ఉపాధ్యాయులు సిహెచ్.శ్రీనివాసరావు, యం.నాగభూషణం పుష్పగుచ్ఛంతో అభినందించారు.

రత్నం ఒలింపియాడ్ ఆవరణలో జరిగిన అభినందన కార్యక్రమంలో రత్నం విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు, ప్రిన్సిపాల్ కె.వి.డి.మనోజ్‌కుమార్, ఏ.ఓ. రుక్మిణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# వేదవ్యాస మ్యాథ్స్ వర్క్‌ఫెస్ట్



మ్యాథ్స్ వర్క్‌ఫెస్ట్‌లో వివిధ నమూనాలను ప్రదర్శిస్తున్న చిన్నారులు

అంతర్జాతీయ ఖ్యాతిని పొందిన భారతదేశ గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా నెల్లూరు మాగుంటలే-అవుట్‌లోని వేదవ్యాస స్కూలులో ఈనెల 22న మ్యాథ్స్ వర్క్‌ఫెస్ట్ జరిగింది. ఇందులో విద్యార్థులు వివిధ ఆకారాలలో రోబోలు, త్రికోణమితి, బీజగణితం, అంకగణితం, తదితర గణితశాస్త్ర విభాగాలకు సంబంధించిన నమూనాలు, చార్టులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో ఏర్పాటుచేసిన షాపింగ్‌మాల్‌లో విద్యార్థులే దుకాణాన్ని నిర్వహించేలా చేసి వస్తుమార్పిడి, కొనుగోలు, అమ్మకంలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ ఫెస్ట్‌లో విద్యార్థులు తల్లిదండ్రులు, కరస్పాండెంట్ బాలాజీ, ఉపాధ్యాయులు, పురప్రముఖులు పాల్గొన్నారు.

## డా॥ జగదీష్‌కు అంతర్జాతీయ గౌరవం



నెల్లూరు, నాయుడమ్మ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆల్టర్నేటివ్స్ డైరెక్టర్, కవరైపేటలోని ఆర్.యం.కె.ఇంజనీరింగ్ కాలేజీలో ప్రొఫెసర్, ఆస్ట్రేలియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైఎనర్జటిక్ మెటీరియల్ సైంటిఫిక్ కమ్యూనికేషన్స్ వైస్‌ఛాన్సలర్ డా॥ ఎ.జగదీష్ కెనడా నుండి ప్రచురింపబడే "ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ గ్రీన్ ఎకనామిక్స్ అండ్ ప్రొడక్షన్" ఎడిటోరియల్ రివ్యూబోర్డుకు నియమితులయ్యారు. డాక్టర్ జగదీష్ ప్రత్యామ్నాయ ఇంధనవనరులు, అప్రొప్రియేట్ టెక్నాలజీలలో విశేషకృషి చేశారు. ఆయన అంతర్జాతీయ, జాతీయ వైజ్ఞానిక పత్రికలలో, సదస్సులలో 130కిపైగా పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ప్రపంచంలో ప్రతిష్ఠాత్మకమైన హార్వర్డ్ యూనివర్సిటీలో "నెట్‌వర్క్స్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ సస్టయినబిలిటీ", బ్రిటిన్‌లోని "వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆర్గనైజేషన్ ఎనర్జీ స్టాండింగ్ కమిటీ విండ్ టాస్క్‌ఫోర్స్", అమెరికాలోని ఎంఐటీ, "మీడియా ల్యాబ్ ఏషియా ప్రోగ్రామ్", యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో, బోల్డర్, అమెరికా "ఇంజనీరింగ్ ఫర్ డెవలపింగ్ కంట్రీస్" మొదలైన సంస్థలలో జగదీష్ సభ్యుడు. ఇప్పటికే 30దేశాలలో జరిగిన అంతర్జాతీయ వైజ్ఞానిక సదస్సులో పాల్గొని తన పరిశోధనలను సమర్పించారు. ప్రతిష్ఠాత్మక మార్గరెట్ నోబుల్ ఫౌండేషన్, సీటెల్, అమెరికా అవార్డు, మరో 15జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు. ఈ మేధావికి 'లాయర్' శుభాకాంక్షలు.

## ఆర్టీసీ ఆర్ఎం రవికుమార్

నెల్లూరు ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌గా ప్రస్తుతం పనిచేస్తున్న కొమరయ్యను హైదరాబాద్‌కు బదిలీచేస్తూ ఆయన స్థానంలో ఏలూరు ఆర్ఎంగా పనిచేస్తున్న రవికుమార్‌ను నియమిస్తూ ఈనెల 22న ఉత్తర్వులు అందాయని తెలిసింది. రవికుమార్ నెల్లూరు రీజనల్ కార్యాలయం డిప్యూటీ సిటిఎంగా పనిచేసివున్నారు.

## నెల్లూరు స్టేషన్ మేనేజర్‌కు వెండి పతకం



షాజహాన్‌ను సత్కరిస్తున్న జీఎం అస్థానా

నెల్లూరు నగరంలో చోటుచేసుకున్న తమిళనాడు ఎక్స్‌ప్రెస్ ఘోర దుర్ఘటన ఉదాంతంలో అత్యుత్తమసేవలు అందించిన నెల్లూరు రైల్వేస్టేషన్ మేనేజర్ షాజహాన్‌కు వెండిపతకం లభించింది. ఆదివారం హైద్రాబాద్‌లోని రైల్వే కళాభవన్‌లో జరిగిన నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్ యూత్ కార్పొరేషన్ కార్యక్రమంలో కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి చేతులమీదుగా ఆయన వెండిపతకం, ప్రశంసాపత్రం అందుకున్నారు.


నూతన సంవత్సర శుభాకాంక్షలతో...
పట్టణ, గ్రామీణ ప్రజలకు శుభవార్త!
సూర్యరశ్మి ద్వారా మీ ఇంట వెలుగు
కరెంటు కోత, ఉక్కపోత, బిల్లు మోతకు గుడ్‌బై!
ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్‌లు, కంప్యూటర్‌లు, టి.వి.లు, మిక్సీలు మొ॥ అన్ని గృహోపకరణాలకు పనిచేస్తుంది.
30% ప్రభుత్వ సబ్సిడీ కలదు
40% ప్రభుత్వ సబ్సిడీ కలదు
- సోలార్ ఇన్వర్టర్స్ అండ్ హోమ్ లైటింగ్ సిస్టమ్స్
- Softners, R.O. సిస్టమ్స్
- 25సం॥ ఉచిత విద్యుత్
- బ్యాంకు ఋణ సదుపాయం
- ఉచిత ఇన్‌స్టలేషన్
సోలార్ ఫెన్సింగ్ మా ప్రత్యేకత
బాలు ఆదిత్య సోలార్ షాప్
(Approved by (సాంప్రదాయేతర ఇంధన వనరుల మంత్రిత్వశాఖ) Govt. of India & NEDCAP)
షాపు నెం.15, సింహపురి క్లాత్‌మార్కెట్, లేబాలవారి వీధి, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు - 2. ఫోన్. 0861 - 2303385. సెల్. 98491 60084.
ప్రస్తుతం మీకున్న ఇన్వర్టర్‌ను సోలార్ పవర్‌కు అనుసంధానించు సదుపాయం కలదు.



సోమవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా నెల్లూరు తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో స్వామి అమ్మవార్లను ఊరేగిస్తున్న నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, రూరల్ కాంగ్రెస్ నాయకులు ఆనం విజయకుమార్‌రెడ్డి, విజయడైరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులు

# వివేకా జన్మదిన సందడి



బర్త్‌డే కేక్‌ను కట్‌చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి 64వ జన్మదిన వేడుకలను 23వ తేదీ నగరంలో ఆయన అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నగర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేతంరెడ్డి వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏ.సి సెంటర్‌లోని పార్టీ కార్యాలయంలో 25కిలోల కేక్‌ను కట్ చేసారు. వివేకా ఆరోగ్యం కోసం కులమతాలకు అతీతంగా 64ఆధ్యాత్మిక కేంద్రాలలో ప్రార్థనలు, పూజలు నిర్వహించారు. ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ప్రగతి ఛారిటీస్‌లో మానసిక వికలాంగులకు అన్నదానం నిర్వహించారు. నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, ఇన్‌ఛార్జ్ డీసీసీ అధ్యక్షులు చాట్ల నరసింహారావులు బర్త్‌డే కేక్‌ను కట్ చేసారు. బుర్లా వెంకటేశ్వర్లు, మేఘనాథ్‌సింగ్, ఏసునాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే వివేకా జన్మదినోత్సవం సందర్భంగా పలు ఆలయాలలో పూజలు నిర్వహించారు.

# న్యాయ సమాచార సేవాకేంద్రం ప్రారంభం



న్యాయసేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జస్టిస్ రామ్మోహన్‌రావు

నెల్లూరు రైల్వేస్టేషన్ దగ్గర వున్న జిల్లా ప్రత్యేకరైల్వే మేజిస్ట్రేట్ కోర్టులో "న్యాయ సమాచార సేవాకేంద్రం"ను ఈనెల 22న నెల్లూరుజిల్లా పోర్టుపోలియో న్యాయమూర్తి హైకోర్టు జస్టిస్ నూతి రామ్మోహన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన జిల్లా జడ్జి ఎల్.శ్రీరామమూర్తి మాట్లాడుతూ దీనివలన కక్షిదారులకు, న్యాయవాదులకు వివరాలను తెలుసుకోవడం కేసులను పరిష్కరించుకోవడం వేగవంతమవు తుందని తెలిపారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి ఇ.వి.రామిరెడ్డి మాట్లాడుతూ ఈ కేంద్రం ఏర్పాటులో రైల్వేకోర్టు మేజిస్ట్రేట్ కె.పద్మిని చొరవచూపి సమయం లేక పోయినా రెండు రోజుల్లోనే అన్ని సౌకర్యాలు ఏర్పరచారని అభినందించారు. కార్యక్రమంలో రెండో అదనపు జడ్జి ఎ.వి.రమణ, జిల్లా జడ్జిలు పి.మురళీమోహన్‌రెడ్డి, ఎస్.సీతారాజ్య లక్ష్మి, విఆర్.మధుసూదనరావు, సీనియర్ సివిల్ జడ్జిలు ఎస్.రజని, వి.వి.సదానందమూర్తి, న్యాయ సేవాధికార కార్యదర్శి ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎన్నికల్లో ఎన్‌యంయూదే పైచేయి

నెల్లూరు రీజనల్ పరిధిలో ఆర్టీసీ కార్మికుల యూనియన్‌లకు జరిగిన ఎన్నికల్లో నేషనల్ మజ్దూర్ యూనియన్(ఎన్‌యంయూ)దే పైచేయిగా నిలిచింది. జిల్లాలోని 10డిపోల్లో జరిగిన ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో 8స్థానాలు ఎన్‌యంయూ పరం కాగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) నెల్లూరు -1, నెల్లూరు-2 డిపోల్లో గెలుపు సాధించింది. అయితే రాష్ట్రస్థాయి గుర్తింపుకు ఇతర జిల్లాలో వచ్చే ఫలితాలలో ఎస్‌డబ్ల్యుఎఫ్‌కే విజయం ఖాయమని ఆ నాయకులు చెబుతున్నారు. రీజనల్‌స్థాయిలో తమకే గుర్తింపు ఖాయమని ఎన్‌యంయూ పేర్కొంది. మొత్తం మీద రెండు యూనియన్ల నాయకులు ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో బాణాసంచా కాల్చి సందడి చేశారు.

# కొత్త హంగులతో... రాష్ట్ర బడ్జెట్

\- ఆర్థికమంత్రి ఆనం



ఈసారి రాష్ట్ర బడ్జెట్ ఒక నూతన ఒరవడితో వుండబోతుందని రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటించారు. ఆదివారం నెల్లూరులోని ఏ.సి. సెంటర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిసారీ రాష్ట్ర బడ్జెట్ తర్వాత కేంద్రబడ్జెట్ వుండేది. కాని ఈసారి మాత్రం కేంద్రబడ్జెట్ తర్వాతే రాష్ట్ర బడ్జెట్ వుండబోతుంది. అనేక నూతన విధానాలతో బడ్జెట్‌ను రూపొందిస్తున్నాం. ప్రతి ఏటా సమగ్రమైన చర్చలు లేకుండా బడ్జెట్ ప్రవేశపెట్టేవాళ్లం. దానివల్ల బడ్జెట్‌లో కొన్ని లోపాలు బయటపడేవి. ఈసారి అలా చేయదంలేదు. అసెంబ్లీలోని అన్నిపక్షాల ఎమ్మెల్యేలతో కలసి 10 సబ్‌కమిటీలను నామినేట్ చేస్తున్నాం. ఈ సబ్‌కమిటీలలో సమగ్రంగా బడ్జెట్‌పై చర్చ జరుగుతుంది. వారు అందించిన సూచనల మేరకు నివేదికలను తయారుచేస్తాం. ఆ తర్వాతే ప్రీ బడ్జెట్ సమావేశాలు జరుపుతాం. ఈ నివేదికలను సీఎంకు, స్పీకర్, శాసనమండలి ఛైర్మెన్‌లకు పంపుతాం. వారి పరిశీలన అనంతరం గవర్నర్‌కు పంపడం జరుగుతుంది. అందుకే వచ్చే ఏడాది బడ్జెట్ సమావేశాలను ఫిబ్రవరిలో కాకుండా మార్చి 11 నుండి మొదలుపెడుతున్నట్లు చెప్పారు. జాతీయాభివృద్ధి సంస్థ సమావేశంలో తాను ఈసారి ప్రతినిధిగా పాల్గొంటున్నట్లు తెలిపారు. సహకార ఎన్నికలను రాజకీయం చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, ఈ ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక చట్టం వుందని, అందరూ దాని గురించి తెలుసుకుని మాట్లాడాలని మంత్రి హితబోధ చేసారు.

ఈ సమావేశంలో నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, మాజీఎమ్మెల్యేలు కంభం విజయరామిరెడ్డి, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సి.వి.శేషారెడ్డి, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, డీసీసీ ఇన్‌ఛార్జ్ అధ్యక్షులు చాట్ల నరసింహారావు, డీసీసీబీ ఛైర్మెన్ వేమారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి, రూరల్ కాంగ్రెస్ నాయకులు ఆనం విజయకుమార్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాల్మేటి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నగారిని విస్మరించడం.. తెలుగుజాతికే అవమానం



ఈనెల 27, 28, 29తేదీలలో తిరుమల తిరుపతిలో జరుగుతున్న ప్రపంచ తెలుగుమహాసభలలో యన్.టి.ఆర్‌కు సముచితస్థానం కల్పించకపోవడం చాలా దురదృష్టకరమని మాజీమంత్రి అఖిల భారత యన్.టి.ఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు తాళ్లపాక రమేష్‌రెడ్డి ఆరోపించారు. ఆంధ్రుల అభిమాన అన్న, మాజీముఖ్యమంత్రి "తెలుగు" పదంతో పార్టీని పెట్టిన గొప్పనాయకుడు నందమూరి తారకరాముడిని ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించక పోవడం తెలుగుజాతికే అవమానమన్నారు. ఈ విషయమై మహాసభలను ప్రారంభించనున్న భారత రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీకి ఫ్యాక్స్ ద్వారా వినతిపత్రం అందచేయడం జరిగిందని ఆదివారం నెల్లూరు యన్.టి.ఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. భారతదేశంలో తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నలుదిశలా చాటి చెప్పిన విశ్వవిఖ్యాత నట సార్వభౌమగా ప్రపంచంలో ఉన్న తెలుగు వారందరి హృదయాలలో నిలిచిన వ్యక్తి నందమూరి తారకరామారావని అన్నారు. చక్కని పదజాలంతో తియ్యని పరిజ్ఞానంతో తనకట్టు, బొట్టు, పంచెకట్టుతో తెలుగుజాతికే ప్రతినిధిలా ప్రపంచమంతా తెలుగుకీర్తిని చాటుతూ తిరిగిన వ్యక్తి యన్.టి.ఆర్ అని, ఈ మహాసభల కోసం ఏర్పాటుచేసిన 11వేదికలలో ఒక వేదికకు ఆయన పేరు పెట్టాలని అలాచేసిన నాడే ఆ మహాసభలు సార్థకమౌతాయని రమేష్‌రెడ్డి అన్నారు.

ఈ సమావేశంలో నెల్లూరు మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ శ్రీమతి తాళ్ళపాక అనూరాధ, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కిలారి వెంకటస్వామినాయుడు, నూనె మల్లికార్జున, ఓట్టూరు సంపత్‌రాజులు పాల్గొన్నారు.



PDF Compressor Free Version



# 7 మందికి ప్రాణం

(మొదటిపేజీ తరువాయి)

అయితే పేరు గొప్ప ఊరు దిబ్బ... అనే పద్ధతిలో ప్రతి పథకంలో ఆరంభ శూరత్వం చూపించినట్లే ఈ పథకాన్ని కూడా మన ప్రభుత్వం గత యేడాది ప్రారంభించినప్పటికీ, అధికారుల అల సత్వం, వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఒక్క హైదరాబాదు నగరంలోనే ఏడాదికి కొన్ని వందల "బ్రెయిన్‌డెడ్" కేసులు మార్చురీకి వెళ్లిపోతున్నాయి. ఈ 'బ్రెయిన్‌డెడ్' రోగి ద్వారా 7జీవితాలకు వెలుగునివ్వచ్చన్న అక్షరసత్యాన్ని తెలిసీ తమకెందుకులే అని వూరుకుంటున్నారు ప్రభుత్వ డాక్టర్లు.

1997లో చెన్నైలో ప్రారంభించబడిన "మోహన్ ఫౌండేషన్" (మల్టీ ఆర్గాన్ హార్వెస్టింగ్ ఎయిడ్ నెట్‌వర్క్) అనే స్వచ్ఛంధ సంస్థ ఈ అవయవదానంపై అవ గాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యవంతుల్ని చేయడమే కాకుండా తమ దృష్టికి వచ్చిన 'బ్రెయిన్‌డెడ్' కేసుల వివరాలతో వెంటనే స్పందించి రోగికి సంబంధిత కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేసి రోగికి సంబం ధించిన అవయవాలను అవసరమైన వారికి 'దానం' చేయించడానికి విశేషకృషి జరుపు తోంది. ఈ సంస్థ తమిళనాడులో ఎన్నో ప్రాణాలకు బాసటగా నిలిచి 2002లో హైదరాబాదులోనూ 2009లో విశాఖ పట్టణంలోనూ తమ శాఖలను ప్రారం భించి సమాజసేవ పట్ల ఆసక్తి వున్నవారిని సభ్యులుగా చేర్చుకుని "అవయవదానం" యొక్క ప్రాముఖ్యతకు ప్రచారం కల్పి స్తోంది.

ఒకసారి 'బ్రెయిన్ డెడ్' జరిగితే ఇక మనిషి దేహంలో వూపిరున్నా ప్రాణం లేనట్లే. కొన్ని సందర్భాల్లో "బ్రెయిన్‌డెడ్" రోగిని ఎదురుగా వుంచుకుని నెలలు, సంవత్సరాలూ వారు కోలుకోవాలని ఆస క్తిగా ఆశగా బంధువులు ఎదురుచూస్తుం టారు తప్ప మళ్లీ ఆ రోగి కోలుకోవడం అన్నది అసాధ్యం. ఈ విషయంపై వైద్యులు పరిపూర్ణ అవగాహన కలిగి వున్నప్పటికీ సదరు వాస్తవాన్ని రోగి బంధువులకు చెప్పడంలో విఫలమౌతుండడంతో ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

"బ్రెయిన్‌డెడ్" జరిగిన రోగికి సంబం ధించిన రెండు కళ్లని, గుండెకు సంబం ధించి రెండు కవాతులని, రెండు కిడ్నీలని 6మందికి అమర్చడంతో పాటు లివర్ (కాలేయం)ని ఒకరికి అమరుస్తారు. దీంతో మొత్తం చికిత్స అవసరమైన 7మందికి వారి జీవితాలలో కొత్త వెలుగుని నింపినట్లవు తుంది. ఈ ప్రక్రియను ఒక్క తమిళనాడు ప్రభుత్వం మాత్రమే గత దశాబ్దానికిపైగా చిత్తశుద్ధితో అమలు చేస్తోంది. అక్కడి వైద్యులు సైతం "బ్రెయిన్‌డెడ్" కేసుల్లో రోగి బంధువులకి అవగాహన కల్పించి మెదడు స్థంభించిన వారి భాగాలను తీసి అవసర మైన వారికి అందించడంలో సఫలమౌతు న్నారు. గత 12 సంవత్సరాల కాలంలో ఇప్పటివరకు 1505మందికి తమిళనాడు డాక్టర్లు పునర్జన్మ కల్పించారు. తమిళ నాడులో ఈ విధానం సక్రమంగా అమ లవుతున్నందునే ఇటీవల మహారాష్ట్ర మాజీముఖ్యమంత్రి విలాస్‌రావ్‌దేశ్‌ముఖ్ కాలేయ మార్పిడి కోసం చెన్నైకి తరలిం చారు. శరీరంలోని అన్ని భాగాలలో అత్యంత సున్నితమైంది కాలేయం. ఈ మార్పిడి చికిత్స అతికొద్దిమందికి మాత్రమే సఫలమౌతుంది. కాలేయ మార్పిడి సమ యంలో అది ఇచ్చే వారికి, అమర్చుకునే వారికి ఇద్దరికీ పలుకోణాలలో పరీక్షలు జరిపిన తరువాతే ఈ శస్త్రచికిత్సకు పూను కుంటారు. "అవయవదానం" విషయంలో ఎలాంటి అవకతవకలు జరక్కుండా తమిళనాడు ప్రభుత్వం ఈ ప్రక్రియకోసం ముఖ్యకార్యదర్శి నేతృత్వంలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసింది. ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆసుపత్రులలో ఎక్కడ బ్రెయిన్‌డెడ్ కేసును గుర్తించినా వాళ్లు వెంటనే సదరు విషయాన్ని ఈ కమిటీకి తెలియజేయాలి. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నమోదైన రికార్డులలో సీనియారిటీ లేదా వ్యాధి తీవ్రతను బట్టి ఆ అవయవాలు ఎవరికి అమర్చాలన్న విషయం ఈ కమిటీ వెంటనే నిర్ణయించి అందుకు అవసరమైన చర్యలను చేపడుతుంది. ఈ విషయంలో చిన్నా, పెద్దా, పేద, గొప్ప అన్న తేడాలేకుండా అవసరాన్ని బట్టి ఆవశ్యకతను బట్టి సాధ్య మైనంతవరకూ తమ వద్ద వున్న జాబితాలో ప్రాధాన్యత ప్రకారమే వీటిని అమరుస్తారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి ఆనం రామ నారాయణరెడ్డి చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఇదే తరహా ప్రక్రియని మన రాష్ట్రంలో కూడా అమలుచేయడానికి సన్నాహాలు చేస్తోంది. 2013 జనవరి 1వ తేదీ నుండి బ్రెయిన్‌డెడ్(మెదడు స్థంభన) జరిగిన రోగి వివరాలను వెంటనే సంబంధిత డాక్టర్లకు లేదా హాస్పిటల్‌కు తెలియజేసి ఆ రోగి కుటుంబసభ్యులకు అవసరమైన హితబోధ చేసి వెంటనే ఆ రోగి శరీరంలోని భాగా లను ఇతరులకు అమర్చడానికి వీలయ్యే టట్లుగా చర్యల్ని రూపొందించి అమలు చేయనున్నారు. ఇప్పటికే "మోహన్ ఫౌండే షన్" వంటి సేవాసంస్థల ద్వారా "అవ యవదానం" గురించి ఇప్పుడిప్పుడే అవ గాహన కలిగించుకుంటున్న వారి శాతం పెరుగుతూ వుంది. ప్రభుత్వం కూడా ఇలాంటి కార్యక్రమాలకు బహుళ ప్రచారం కల్పించి ఈ "జీవన్‌దాన్" పథకాన్ని ప్రజల ముంగిళ్లలోకి తీసుకువెళ్తే కొన్ని వందల మంది జీవితాలలో కాంతిని చూపినట్లవు తుంది. మోహన్ ఫౌండేషన్ వారు వీలయి నంత ఎక్కువమందిని చైతన్యవంతుల్ని చేస్తూ తమ సంస్థలో సభ్యులుగా అనేక మందిని చేర్చుకుంటూ వారి వద్ద అవ యవదానానికి సంబంధించిన డిక్లరేషన్‌ను తీసుకుని వారికి మోహన్ ఫౌండేషన్ గుర్తింపుకార్డును ఇస్తున్నారు. ఎవరికైనా బ్రెయిన్‌డెడ్, లేదా ఇతర ఏదన్నా ప్రమాదం వల్ల ప్రాణహాని జరిగితే తామే స్వచ్ఛం ధంగా ఈ అవయవ దానానికి అంగీకరిస్తు న్నట్లుగా పొందుపరచిన గుర్తింపుకార్డును మోహన్ ఫౌండేషన్ తమ సభ్యులకు అందజేస్తోంది. ఇలాంటి సంస్థలు అనేకం ఇప్పుడిప్పుడే జీవం పోసుకుంటూ చాలా మందికి పునర్జీవితాన్ని కల్పిస్తున్నాయి. బ్రతుకు, బతికించు అన్న సిద్ధాంతంతో పాటు నువ్వు బ్రతకలేనప్పుడు ఇతరులనైనా బ్రతికించన్న ఈ సిద్ధాంతం సమగ్రరీతిలో ప్రజలముందుకు తీసుకెళ్లగలిగితే తమ ప్రాణాలతో ప్రాణం పోసిన వారే నిజమైన దైవాలుగా మిగిలిపోతారు.

## సీఎంఆర్‌లో 'కామ్నా' సందడి




లక్కీడ్రా విజేతను ప్రకటిస్తున్న సినీనటి కామ్నా జెత్మలానీ

బుధవారం రాత్రి నెల్లూరులోని సీఎంఆర్ షోరూంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన 'హోండా ఇయాన్ డీలక్స్ కారు' బంపర్ డ్రాకు సినీనటి కామ్నా జెత్మలాని ముఖ్యఅతిథిగా విచ్చేసారు. అన్నివర్గాల వారికి అందుబాటులో దుస్తులు అందించే ఏకైక షోరూంగా ఆమె సీఎంఆర్‌ను అభివర్ణించారు. ఇక్కడవున్న గోల్డ్, శారీస్, లైటింగ్, స్వరమాధురి, సంగీత చీరలు, శాండిల్, కల్యాణపట్టు, డైమండ్ చీరలను చూస్తుంటే మతిపోతుందన్నారు. ఇక్కడి బంగారం ఆభరణాల డిజైన్‌లు ...స్తే వెంటనే కొనేయాలనిపిస్తుందన్నారు కామ్నాజెత్మలాని. ఈ సందర్భంగా ఆమె ...లమీదుగా లక్కీడ్రా తీయగా కోట మండలం విద్యానగర్‌కు చెందిన ఇ.నాగరాజు విజేతగా నిలిచి కారును సొంతం చేసుకున్నారు. కామ్నా జెత్మలానీ విజేతకు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ నెల 23, 24, 25 తేదీలలో నిర్వహించిన లక్కీడ్రాలో విజేతలకు ఆమె బహుమతులందజేసారు. ఈ కార్యక్రమంలో షోరూం అధినేత మాపూరి వాసు, రాజీయాద్స్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.


స్మృత్యంజలి



డా॥ సి.మధుసూదనరెడ్డి

జననం: 04.11.1950 మరణం: 31.12.2005

ఆత్మీయానుబంధాలను మాకు పంచి
చెదరని మీ చిరునవ్వును మాకు మిగిల్చి,
మీరు మాకు దూరమై ఏడేళ్లు గడిచాయి.

మరపురాని మీ మధురస్మృతులతో...

తండ్రి : చిట్టమూరు పద్మనాభరెడ్డి
మాజీ వైస్‌ఛైర్మెన్, జిల్లా పరిషత్, నెల్లూరు.
తల్లి : చిట్టమూరు అనసూయమ్మ
భార్య : డాక్టర్ చిట్టమూరు భారతి
కుమారుడు : చిట్టమూరు లోహిత్
కుమార్తె : చిట్టమూరు ప్రణీత
చెల్లెలు : నిర్మల
బావ : డా॥ సి.యం.కె.రెడ్డి
మరియు కుటుంబసభ్యులు

PDF Compressor Free Version



కదంబం

# కొత్తపల్లవి

చిన్ని నారాయణరావు
నెల్లూరు, 94402 02942.

అవినీతి -
ఛత్ర చకచ్ఛకిత ఛాయల్లో బిక్కుబిక్కుమంటూ
బిక్కు చిక్కి బ్రతుకుజీవుడా అంటూ
కాలం వెళ్ళదీస్తున్నదీ లోకం
ప్రతి ప్రక్రియకూ జరిమానాల నజరానాలు
మామూలే(ళ్ళే)నంటూ నినదిస్తున్నదీ
అధికార అహంకారం
జనం గాలి పీల్చినంత అలవోకగా
వృక్షం ప్రాణవాయువును విడుదల చేసినంత
అవలీలగా -
ప్రతి పని ముంగిటా పైసలు తాకట్టు
ఇదే ఈ నవీన మనిషి జన్యుకణంలోని గుట్టు
బ్రతుకు కడలి అంచుకు చేరుతున్నా
వ్యక్తి బాధల సుడిగుండాల వలయంలో
విలవిలమంటున్నా
అధి పెంచుకోసమైనా...బంచనుగా
ఊపాయి చెల్లించాల్సిందే
అదో వ్యసనమై కాటేసిన కారుమేఘం
మనిషితనాన్ని కబళించిన విస్ఫోటనం
అయ్యగారలిప్పుడు-
నడుస్తున్న అక్రమార్జనల ప్రతిరూపం
అదనపు సంపాదనే ధ్యేయంగా
ఆకాశమంత విస్తరించాల్సిన మనిషి
బోన్సాయిగా ప్రత్యక్షమవుతున్నాడు
చీకటి ముసుగేసుకొని
వెలుగు కిరణాలకోసం పరితపిస్తున్నాడు
ఇప్పుడు ఆఫీసుల భాష
కరెన్సీ భాష
నోట్లదొంతరలతో తులతూగే
ఎమర్జెన్సీ ఘోష
అందుకోండి అయ్యలారా-
నాదో మనవి సుప్రభాతం
మనిషికిది బ్రతుకుపోరాటం
ఇకపై ఇదేదో పవిత్ర కార్యమని చాటిచెప్దాం
ఏ చట్టాలు చెప్పకున్నా మనమే చట్టబద్ధంచేద్దాం
నవీన సిటిజన్ చార్టీల
సరికొత్త నివేదికలను ప్రతిపాదిద్దాం
అయితే-
ఉద్యోగుల వేతనాలకు
ఫుల్‌స్టాప్ పెడదాం
జీతాల్ని జామ్ చేసేద్దాం
ఖజానాకు జమచేసేద్దాం
రండ్, ఇకపై సరికొత్త చట్టాల్ని రూపొందిద్దాం!

# నిర్లక్ష్యానికి నిదర్శనం




[illegible]

# శతకోటి సమస్యలకు అనంతకోటి ఉపాయాలు

గళ్పిక

[illegible]

# వైభవంగా వైకుంఠ ద్వార దర్శనం



చారిత్రక ప్రాధాన్యత సంతరించుకున్న ఉత్తర శ్రీరంగమైన నెల్లూరులోని తల్పగిరి రంగనాయకులస్వామి ఆలయంలో ఈ నెల 24న ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వారదర్శనం వైభవంగా జరిగింది. వేకువజామున ఉత్తరద్వారంలో ఉభయనాంచారీ సమేత శ్రీరంగనాథుని ఉత్సవమూర్తులను కొలువుదీర్చారు. అలంకార మండపం నుంచి ప్రదక్షిణగా వచ్చి వైకుంఠద్వారం ఎదురుగా నిలిచిన నమ్మాళ్వార్ తొలిదర్శనం చేసుకోవడంతో భక్తుల హర్షధ్వానాల మధ్య వైకుంఠద్వారం తలుపులు తెరిచారు. తదుపరి కర్పూర నీరాజనం అందుకొన్న శ్రీరంగనాథుడు, నాంచారులతో కలిసి నమ్మాళ్వారు వసంత మండపంలో ప్రదక్షిణోత్సవం చేసి అలంకార మండపంలో కొలువుదీరారు. భక్తులు వైకుంఠద్వారం నుంచి శ్రీరంగనాథుని మూలమూర్తిని భక్తిపూర్వకంగా దర్శనం చేసుకున్నారు. స్వామి దర్శనం కోసం విశేషంగా జిల్లా నలుమూలల నుంచే కాక పరిసర జిల్లాలైన ఒంగోలు, గుంటూరుజిల్లాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. దర్శనానికి క్యూలైను రాత్రివరకు బారులు తీరగా దర్శనానికి దాదాపు రెండు గంటలపాటు సమయం పట్టింది. రాత్రి రాపత్తు అధ్యయనోత్సవాలు మొదలయ్యాయి. ఉదయం నుంచి రాత్రివరకు కొలువైన రమేష్‌బాబు మిత్రబృందం భక్తులందరికీ ప్రసాదం పంపిణీచేసింది. ఆలయ ప్రధాన అర్చకులు దివాంజి అగస్త్యాచార్యుల ఆధ్వర్యంలో అర్చకులు ఉత్సవ మూర్తులను విశేషరీతిలో అలంకరించారు. వజ్రాభరణాలతో అలంకరించి కొలువుదీర్చారు. ఆలయ కార్యనిర్వహణాధికారి పాయసం నాగేశ్వరరావు, దేవాదాయ, ధర్మాదాయశాఖ జిల్లా సహాయ కమిషనర్ యాంవిరెడ్డి, ఇన్‌స్పెక్టర్లు శైలేంద్ర, వెంకటరమణ, సూపరింటెండెంట్ సుధాకర్, ఆలయ మాజీచైర్మన్ ప్రత్తి రవీంద్రబాబుల పర్యవేక్షణలో పోలీసుల సహకారంతో ముక్కోటి ఏకాదశి ఉత్తరద్వారదర్శనం కార్యక్రమం చిన్న ఒడిదుడుకులు లేకుండా సజావుగానే సాగింది. ఆనం వెంకటరమణమ్మ, కందర్ప రాధాకృష్ణ, కిశోర్‌నాథ్, చందూరు సుందరరామ్మ, రౌతు నరసింహారావు, గుండవల్లి సుదర్శన్, నేళ్ళ సిద్దయ్యనాయుడు, రాజా హిందుసెయ్యలు ఉభయకర్తలుగా వ్యవహరించగా, నెల్లూరు నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, దేవాదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ శ్రీనివాసరావు, నగర పాలక సంస్థ కమిషనర్ టి.యస్.ఆర్.ఆంజనేయులు, ఆనం విజయ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంగడి ముక్కోటి ఆదాయం

[illegible]

PDF Compressor Free Version



# అధికారపార్టీకే సహకారం

- బీద రవి చంద్ర



జిల్లాలో జరగబోయే సహకార ఎన్నికలు కాంగ్రెస్ అధికారపార్టీ దుర్వినియోగానికి అద్దం పట్టనున్నాయని తెలుగు దేశంపార్టీ జిల్లా అధ్యక్షుడు బీద రవి చంద్ర పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరులోని జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేవలం కాంగ్రెస్‌పార్టీ కోసమే సహకార ఎన్నికలను నిర్వహిస్తున్నట్లుగా వుందన్నారు. రైతులను ఓటర్లుగా చేరాలని చెప్పిన సహకార అధికారి చివరిరోజు అదే రైతులకు అందుబాటులో లేకుండా పోయారని విమర్శించారు. అధికారులు, మంత్రులు, కాంగ్రెస్ నాయకుల ఇళ్లల్లో కూర్చుని కాంగ్రెస్ వాళ్ల ఓట్లు మాత్రమే నమోదుచేసారని, ప్రతిపక్షాల ఓటర్ల దరఖాస్తులను పక్కన పడేసారని, సభ్యులుగా చేరిన వారికి రశీదులు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. పలు చోట్ల తెలుగుదేశం వాళ్ల ఓట్లను నమోదు చేయబోమని సిఇఓలే చెప్పడం దారుణమన్నారు. కలిగిరి మండలంలో రైతులు పోలీస్‌స్టేషన్‌లో ఇవ్వాల్సి వచ్చిందని, అల్లూరులో సహకార సొసైటీ కార్య దర్శి కనిపించడంలేదని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని అన్నారు. దుత్తలూరు పోలీసుస్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తే 900దరఖాస్తులు తమ వారివి పక్కనపడేసివున్నారని తేలిందన్నారు. కాంగ్రెస్ అక్రమాలకు వ్యతిరేకంగా తెలుగుదేశంపార్టీ నిరంతరం పోరాడుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్‌వాళ్లు తమపై అనవసర నిందలు వేయడం మాని దమ్ము ధైర్యం వుంటే కాంగ్రెస్ అక్రమాలను అడ్డుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు సి.హెచ్.వెంకటేశ్వరరెడ్డి, దయాకర్‌గౌడ్, ఎం.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఫిబ్రవరిలో బి.సి సదస్సు...

ఫిబ్రవరి మొదటివారంలో నెల్లూరులో తెలుగుదేశంపార్టీ బి.సి సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బీద రవి చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు తెదేపా రాష్ట్ర నాయకులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. పార్టీ ప్రకటించిన బి.సి డిక్లరేషన్, బిసి ప్రాముఖ్యత, ఐక్యత గురించి సదస్సులో చర్చిస్తామన్నారు. అలాగే పార్టీ బి.సి సెల్ జిల్లా కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం జనవరి 4వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## 28న దత్త జయంతి

తిప్పరాజు వెంకటసుబ్బయ్య సత్రం వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్ సారధ్యంలో శ్రీ గణపతి సచ్చిదానందస్వామీజీ ఆశీస్సులతో ఈ నెల 28వ తేదీ సాయంత్రం 6గంటలకు దత్త జయంతి మహోత్సవం టి.వి.యన్. కళ్యాణసదన్‌లో జరుగనుంది. ఈ సందర్భంగా వేద పఠనోత్సవాలు, కుమారి వి.యల్.శ్రీకళచే కర్నాటక సంగీత కచ్చేరి జరుగుతుంది. అనంతరం నెల్లూరు బ్రాహ్మణ మహాసభ అధ్యక్షులు రాళ్ళపల్లి రామసుబ్బారావును సత్కరించడం జరుగుతుంది.

పై కార్యక్రమంలో నెల్లూరు నగర ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తిప్పరాజు వెంకటసుబ్బయ్య సత్రం ధర్మకర్తల మండలి ఒక ప్రకటనలో కోరింది.

# నా కలం... నా గళం




**నా కలం - నా గళం**

రచన:
**'పద్మశ్రీ' తుర్లపాటి కుటుంబరావు**
పేజీలు: 148 వెల: రూ.100/-
ప్రతులకు:
**శ్రీ సుందర శేషమాంబ పబ్లికేషన్స్**
విజయవాడ.

ఆ కలం.. ఆ గళం... ఆరున్నర దశాబ్దాల కాలంలో జరిగిన అనేకానేక ఘట్టాలకు ప్రత్యక్షసాక్షి 20వ శతాబ్దంలో ప్రారంభమై 21వ శతాబ్దిలో కూడా నడుస్తున్న కథకావడం తెలుగు వారికి ఆయన అపు రూప వ్యక్తికావడం, ఆ వ్యక్తిత్వానికి తెలుగుజాతి జేజేలు పలకడం, ప్రభుత్వం అనేక అవార్డులతోను 'పద్మశ్రీ' బిరుదుతోను సత్కరించడం గ్రంథాలయ పరిషత్ చైర్మెన్‌గా గౌరవించడం అంతేకాక ప్రజలు మరిన్ని రివార్డులతో ఆయన్ను తమ ఆత్మీయ బంధువుగా భావించడం తుర్లపాటి వారి ప్రత్యేకత.

ఓ కార్పొరేటరు స్థాయి నాయకుడే కోట్లకు పడగెత్తుతున్న దౌర్భాగ్యం మనది. రాజకీయం కేవలం ధనసంపాదనా మార్గంగా, అదో సాధనంగా ఉపయోగపడ్తున్న కాలం ఇది. అందుకు భిన్నంగా ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేసిన ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశంపంతులు పదవీవిరమణ తర్వాత ఔషధసేవనం కోసం ఆ రోజుల్లో కేవలం అయిదు రూపాయలు బదులిమ్మని శ్రీ తుర్లపాటి కుటుంబరావు దగ్గర తీసుకొని వైద్యం చేయించుకొన్న సంఘటన మనకు కన్నీళ్ళు తెప్పిస్తుంది. ఆనాటి వ్యక్తుల ఉన్నత ప్రమాణాలకు నీతి, నిజాయితీలకిది నిలువెత్తు నిదర్శనం. వర్తమానంలో పతనావస్థను మనకళ్ళ ముందు నిలిపే అపూర్వ సంఘటనను తుర్లపాటి వారు తన ఆత్మకథనంలో వివరించారు. 'నాకలం-నాగళం' పుస్తకంలోని ఈ సన్నివేశంతో ఒక్కసారిగా దిగజారిన రాజకీయ వ్యవస్థకు తుర్లపాటి అద్దం పట్టిన తీరు అనిర్వచనీయం.

కొందరి జీవితం ఓ చరిత్రగా మిగిలిపోతుంది. భావితరాలకు మార్గదర్శకమవుతుంది. మరికొందరి జీవితాలు కాలగర్భంలో కలిసిపోతాయి. అలాంటి తొలుత పేర్కొన్న అరుదైన వ్యక్తి జీవిత చరితమే తుర్లపాటి ఆత్మ కథనమైన 'నాకలం-నాగళం' ఇది ఆయన వ్యక్తిత్వ పరిమళ పీచిక. ప్రతిభాపాటవగీతిక.

గొప్ప పాత్రికేయుడిగా అనువాదకుడిగా తెలుగు వారి గుండెల్లో కొలువైన వ్యక్తిత్వం కుటుంబరావు గారిది. వందేమాతరం రామచంద్రరావు అన్నట్లు తుర్లపాటికి ఎంతో పేరు ప్రఖ్యాతులు రావడానికి మూడు 'పి'లు కారణం అనడం అక్షరాల నిజం ఒకటి పిక్చర్ అయితే మరోటి పెన్. ఇంకోటి ప్లాట్‌ఫామ్. ఇలా మూడు 'పి'లతో ముచ్చటగా తెలుగువారి హృదయాలను కొల్లగొట్టారంటే అత్యుక్తి కాబోదు.

నార్ల వారి శైలి పట్టుకొని శ్రమించి, తపస్సువలె తపించి జర్నలిస్టునయ్యానని వినమ్రంగా చెప్తారు తుర్లపాటి. నార్ల వెంకటేశ్వరరావు శైలే వేరంటారాయన ఆ వాక్య రచనా రీతే వేరంటారు. ప్రతి వాక్యం వచన కవితేనంటూ వారి శైలి అనుసరణీయంగా పేర్కొంటారు. వాటిని హృద్గతం చేసుకొని తాను జీవితంలో పాత్రికేయవృత్తిలో ఎంతగానో రాణించగల్గానని, తుర్లపాటిలోని జర్నలిస్టు జననం నార్ల వారి ఏకలవ్య శిష్యత్వమేనని చెప్పడం ఆయనలోని నిజాయితీకి నిదర్శనమేకాక నార్లవారి రచనా పటిమకూ ఇది సంకేతం.

ఆరు దశాబ్దాలకు పైగా విస్తరించిన పాత్రికేయ ఉపన్యాస జీవితంలో ఎదురైన సంఘటనలు వివరిస్తూ మనలో ఉత్సుకతను ఆసక్తిని కల్గిస్తూ సందేశాత్మకంగా సాగిన ఈ పుస్తకం ఓ పారాయణ గ్రంథంగా విలువలను బోధిస్తుంది. కర్తవ్యబోధన చేస్తుంది.

గొప్ప ఉపన్యాసకోవిదులైన తుర్లపాటి వారు చిన్ననాటి నుంచి డిబేటింగ్ సొసైటీల వేదికపై నుంచి కాలక్రమేణా ఉపన్యాస కేసరిగా ఎదిగి ప్రధాన మంత్రుల వేదికపై నుంచే ప్రసంగాలు చేయడం మనందరికీ గర్వకారణం. 'కోల్డ్‌వార్'ను ప్రచ్ఛన్న యుద్ధంగా తెనిగించి అనువాదంలో ఎలా పట్టుసాధించారో చెప్తారాయన.


సమీక్షకులు:
చిన్ని నారాయణరావు
నెల్లూరు

స్త్రీలకు విద్య అనవసరమని చేసిన ప్రసంగం గుర్తించి తప్పొప్పుకొని వారిని క్షమించమని అడిగిన హృదయ వైశాల్యం, భేషజంలేనితత్త్వం తుర్లపాటిది. ఆ సంఘటన తన జీవితంపై ఎంతో ప్రభావం చూపిందంటూ, అప్పటి నుంచి స్త్రీలను ఎంతో గౌరవించానంటారాయన. తప్పుగా మాట్లాడినా తన తప్పును దిద్దుకోవడంలో వెరవని విజ్ఞుడాయన.

పాత్రికేయరంగంలో ప్రవేశించిన తర్వాత తొలుతగా ఆయన 'స్వరాజ్యంలో స్వరాష్ట్రం' అన్న శీర్షికతో 'మాతృభూమి' రాజకీయ వారపత్రికలో 1947 మార్చిలో తొలి వ్యాసం రాశారు. అప్పటికి ఆయన వయస్సు 14ఏళ్ళే. నూనూగుమీసాల ప్రాయం నుంచే కలం పట్టిన యోధుడు కుటుంబరావు.

తెలుగుకు ప్రాచీన భాషా ప్రతి పత్తి కల్గించాలనే ఉద్యమంలో తనదే తొలి గొంతుక అంటూ 2003 మే నెలలో ప్రారంభించిన ఉద్యమ ఉదంతాన్ని ఉటంకించారు.

రాజీవ్‌గాంధీతో తుర్లపాటికి ఎంతో అనుబంధం ఉండేది. ఆయన తన కొడుక్కి జవహార్‌లాల్ నెహ్రూ అని పేరు పెట్టడం రాజీవ్‌కు సైతం ఆశ్చర్యం కల్గించిందట. నెహ్రూ అనే ఇంటి పేరును సైతం పెట్టుకొంటేనే ఆ పేరుకు న్యాయం జరుగుతుందని తుర్లపాటి వివరణతో రాజీవ్ ఎంతో ఆనంద పరవశుడయ్యాడట. మరో ఆసక్తికరమైన విషయాన్ని సైతం చెప్పారు కుటుంబరావు. తమ ఇంటిలో వివాహాలకు పండిట్ నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ రాజీవ్ గాంధీ మూడు తరాల మహానాయకులు, ప్రధాన మంత్రులు అయిన ముగ్గురి దగ్గర నుంచి శుభ సందేశాలురావడం విశేషం.

నార్ల వెంకటేశ్వరరావు పై తనకున్న అభిమానాన్ని అనేక చోట్ల పొందుపరిచారు తుర్లపాటి. తన పాత్రికేయ జీవితానికి గురుద్రోణాచార్యునిగా పేర్కొన్నారాయన, నార్లవారి సంపాదకీయ రచనల్లో పదాల పొందిక, కార్యనిర్మాణచాతుర్యం ఆవిభిన్న విజ్ఞాన విభావం అనితర సాధ్యం అంటూ ఆ పాత్రికేయ ద్రోణాచార్యుని వద్ద పనిచేయడం తన అదృష్టంగా పేర్కొంటారాయన.

ఓ వ్యక్తి ఓ శీర్షికను 50సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా నిర్వహించడం ఓ అరుదైన రికార్డు. ఆ రికార్డును తుర్లపాటి నెలకొల్పారు. 1960లో ప్రారంభింపబడిన 'వార్తల్లోని వ్యక్తి' మూడు దశాబ్దాలు నిర్వహించబడింది. ఆ తర్వాత ఆ శీర్షిక వార్తల్లో సైతం జనరంజకమైంది. కేవలం ఆ శీర్షిక ఆయనకు ఎనలేనిఖ్యాతిని తేవడం ఆయనతో ప్రజ్ఞకు సంకేతం ఓ చిరుశీర్షిక తుర్లపాటికి ప్రజా జీవితంలోనూ, రాజకీయ రంగంలోనూ ఎంతో ప్రాచుర్యం సంపాదించిందంటే ఆ శీర్షిక ప్రభావం ఎంతో తేటతెల్లమవుతుంది. ఇదో చరిత్రే అవుతుంది.

ఆ రోజుల్లో ప్రధానుల ఇంటర్వ్యూ దొరకడం సులభమేనంటారు తుర్లపాటి. నెహ్రూతో తాను ఇంటర్వ్యూ పొందిన అనుభవాన్ని మననం చేసుకొన్నారాయన. అక్కినేని నాగేశ్వరరావు పేరులో అంతర్భాగమైన నటసామ్రాట్ బిరుదును సూచించిన వ్యక్తి తుర్లపాటేనంటే ఆయన ఆలోచనా విధానం ఏ పాటిదో మనకు అర్థమవుతుంది. ఆ బిరుదు నాగేశ్వరరావుకు బహూకరించిన వేళా విశేషమేమోగాని నాగేశ్వరరావు, నటసామ్రాట్‌లు పర్యాయపదాలుగా మారిపోవడం మనందరికీ తెలుసు.

1951లో డాక్టర్ అంబేద్కర్‌తో ఇంటర్వ్యూ, మహారాజనీతిజ్ఞుడు రాజాజీతో 1952లో ఇంటర్వ్యూ ఇలా ఎందరో మహామహులతో ఇంటర్వ్యూలు చేసిన ఘనాపాటీ మన తుర్లపాటి. ఇలా ఎందరో మహానాయకులతో మెలిగిన తుర్లపాటి వారిని గురించి విశ్లేషిస్తూ ఆనాటి నాయకుల హుందాతనాన్ని ఉదాత్తతను ప్రశంసిస్తారు. అలాగే వారికి అభిప్రాయభేధాలు, సిద్ధాంతవైరుధ్యాలు, కార్యాచరణలో వైవిధ్యాలు మాత్రమే కానవచ్చేవంటారాయన.

నెల్లూరులోని మూడుహాళ్ళ ప్రారంభంలో జరిగిన ఓ సంఘటనను వివరించారీ పుస్తకంలో శ్రీ తుర్లపాటి. నటరత్న ఎన్టీఆర్, డాక్టర్ గోపాలరెడ్డి, మల్లెమాల నాటి రాష్ట్రమంత్రి నేదురుమల్లి విచ్చేసిన సభకు తుర్లపాటి అధ్యక్షులు ఎన్టీఆర్‌ను గురించి చెప్తూ మహోచ్ఛస్వరంతో చిత్రసీమలో ఎన్టీఆర్‌ను కొట్టగల్గినవాడు ఒకే ఒక్కడున్నాడని చెప్పాడట తుర్లపాటి. ఒక్కసారిగా సభనివ్వెరపోయింది. జనసందోహం మాన్పడిపోయారట. ఆకుదుపును తానే ముగిస్తూ ఎన్టీఆర్‌ను కొట్టగల్గినవాడు ఎన్టీఆర్ ఒక్కడే అనే సరికి సభహర్షధ్వానాల్తో దద్ధరిల్లిపోయిందట. ఆ తర్వాత ఎన్టీఆర్ సైతం తుర్లపాటి తర్వాత మాట్లాడాలంటే బిడియంగా ఉంటుందనడం ఆయనలోని ప్రతిభా పాటవాలకు మచ్చుతునకగా పేర్కొనక తప్పదు.

తుర్లపాటి ప్రసిద్ధ పాత్రికేయుడేకాదు. ఆయనలో ఇతర ప్రజ్ఞా విశేషాలు చాలా ఉన్నాయి అని నాటి రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ వాఖ్యానించడంతో బాటు 'పద్మశ్రీ' అవార్డునిచ్చి సత్కరించడం తుర్లపాటి ప్రజ్ఞకు తార్కాణం.

తన లేఖతో బిల్‌క్లింటన్‌ను ప్రతిస్పందింపజేసిన తుర్లపాటి కీర్తి అజరామరం. ఓ చక్కని జర్నలిస్టుగా, మహోపన్యాసకుడిగా, మహారచయితగా తుర్లపాటి తెలుగువారి హృదయాల్లో చిరస్మరణీయుడు ఆయన జీవిత చరిత్ర "నా కలం... నా గళం" ఎంతో మందికి మార్గదర్శనం చేస్తూ స్ఫూర్తివంతంగా నిస్తుందనడంలో సందేహంలేదు.

PDF Compressor Free Version



## మేషం



అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

ఖర్చులు పెరిగినా ఇబ్బందులుండవు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి అవకాశాలు బాగుంటాయి. కొత్త వ్యవహారాలు వాయిదాపడగలవు. పెద్ద పెట్టుబడుల విషయంలో ఆలోచన, కొత్త వస్తు వస్త్రాభరణాలు కుటుంబంలో ఆనందోత్సాహాలు, బంధువులను కలుసుకోవడం, దైవదర్శనాల్లో పాల్గొనడం చేస్తారు. దూరప్రయాణాలు, ఇందులో చికాకులుంటాయి.

## వృషభం



కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు

సేవా, దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు. స్థిరాస్తులపై ఆదాయం లభిస్తుంది. పెద్ద వారి ఆశీస్సులు లభిస్తాయి. క్రీడా సాంస్కృతిక, సాంకేతిక రంగాల వారికి అవకాశాలు చేరువకుతాయి. వృత్తి వ్యాపార సంబంధాలు విస్తరించి ఆదాయం పెరుగుతుంది. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. అనుకున్న పనులు సకాలంలో జరుగుతాయి. ఉద్యోగులతో సాన్నిహిత్యం, సహాయసహకారం లభిస్తుంది.

## మిథునం



మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

కోర్టు వ్యవహారాలు అనుకూలం. ఆర్థిక ప్రయోజనాలు, అధికారుల సహకారం లభిస్తాయి. ఉద్యోగుల ఇబ్బందులు తొలగుతాయి. నేడు కొత్త పనులు ఆరంభించడం వల్ల అనుకూల ఫలితాలుంటాయి. వ్యాపారస్తులకు మంచి ఆర్థికావకాశాలు లభిస్తాయి. నూతన వృత్తి వ్యాపారాల్లో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగులకు ప్రయోజనకరం. ఖర్చులు అదుపులో ఉంటాయి.

## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష

శుభకార్య నిర్ణయాలు జరుగుతాయి, వస్తు వాహన గృహ కొనుగోలు జరుగుతుంది. కుటుంబ సభ్యులకు కొద్ది అనారోగ్య బాధ ఉంటుంది. ముఖ్యమైన పనుల వ్యవహారాలు విషయంలో కొంత నిర్ణయాలు తీసుకుంటారు. అనుకున్న పనులు సవ్యంగా సాగుతాయి. వృత్తి వ్యాపారాలలో కొద్ది మార్పు కలిసి ఆదాయం స్వల్పంగా పెరుగుతుంది. ఉద్యోగప్రయత్నాల్లో ఏకాగ్రత అవసరం.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదము

రాజకీయ వర్గాలతో, అధికారులతో సాన్నిహిత్యం పెరుగుతుంది. నిధి నిర్వహణలో ఉద్యోగులు సామర్థ్యం చూపుతారు. ప్రభుత్వ అనుమతులు అనుకూలం. వ్యాపారవర్గాలకు పెట్టుబడులకు, భాగస్వామ్యాలకు అవకాశాలు ఉంటాయి. బంధుమిత్రులను కలుసుకొని ఉత్సాహంగా గడుపుతారు. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులకు బాగుంటుంది.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

బంధుమిత్రులను కలుసుకుంటారు. ఉద్యోగులకు ప్రయత్నాలు ఫలిస్తాయి. గృహ, వస్తు వాహన కొనుగోలు జరుగుతుంది. వ్యాపారవర్గాలు ఆర్థికంగా బాగుంటారు. జీవిత సహచరులకు, ఆత్మీయులకు అనారోగ్య బాధలుంటాయి. వాహనాలు నడపడం, యంత్రాలు, కరెంటు పనులలో జాగ్రత్త అవసరం. ధైర్యంతో పనులు సరిగా జరుగవు.

## రాశి - మీ వాసి



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
నెల్లూరు

తేది. 28.12.2012 నుండి
తేది. 03.01.2013 వరకు

ఈ వారం మేషంలో కేతువు, వృషభంలో గురువు, మిథునంలో ... ఉంటారు.

### పంచాంగము

తేది 1.1.2013 మంగళవారము ఆంగ్ల సంవత్సరాది.

### ముహూర్తములు

1. తేది 2 బుధవారము ఉదయం గం. 9.34 నుండి గం. 11.22 లోగా ... వివాహ ముహూర్తం.
2. తేది 3 గురువారము ... రాత్రి 8.51 నుండి 10.57 లోగా ... గృహప్రవేశ ముహూర్తం.

### మార్గశిర మాస కృష్ణపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తే. 26 | బుధ | పూర్ణిమ | ఉ.గం.2.44ని |
| తే. 29 | శని | పాడ్యమి | ఉ.గం.4.37ని |
| తే. 30 | ఆది | విదియ | ఉ.గం.6.10ని |
| తే. 31 | సోమ | తదియ | రా.గం.7.08ని |
| తే. 01 | మంగళ | చవితి | రా.గం.7.40ని |
| తే. 02 | బుధ | పంచమి | రా.గం.7.40ని |
| తే. 03 | గురు | షష్ఠి | రా.గం.7.10ని |

## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

శుభకార్యాలు నిర్వహణ కారణంలో ప్రముఖ పాత్ర పోషిస్తారు. ఆలుకాలంలో ఉన్నా పనులు సక్రమంగా జరుగుతాయి. ఖర్చు, లోపలి ఇబ్బందుల నుండి బయటపడతారు. ఆర్థికంగా కాలం అనుకూలం. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం, అభివృద్ధి బాగుంటుంది. ఆదాయం పెరుగుతుంది. కొత్త ఆర్థికావకాశాలు లభించగలవు.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

వ్యాపారవర్గాలకు స్వల్ప అభివృద్ధి ఆదాయం ఉంటుంది. అనుకున్న పనులపై సరైన నిర్ణయాలు లేకపోవడంతో ఇబ్బందులు ఉంటాయి. బంధువుల రాకపోకలతో ఖర్చు పెరుగుతుంది. ఎక్కువ పెట్టుబడులు పెట్టే ఆలోచనలు. సాహస నిర్ణయాలు గాని చేయవద్దు. వృత్తి వ్యాపారాలలో చికాకులు ఉండవు. కుటుంబ ఆదాయం పెరుగుతుంది. నూతన ప్రారంభంలో ఖర్చులు పెరుగుతాయి.

## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము

బంధువర్గంతో కలిసి సరదాగా గడుపుతారు. ఉద్యోగ నిర్వహణలో గుర్తింపు. అధికారుల సహకారం లభిస్తుంది. ఆ కార్యక్రమాలు, పనులు సానుకూలంగా జరుగుతాయి. ఈ రాశి వారు ఆర్థికంగా పుంజుకుంటారు. ఆదాయం పెరుగుతుంది. స్థిరాస్తుల వివాదాలు పరిష్కారం. కొత్త వస్తు వాహన, గృహోపకరణాలు కొనడం జరుగుతుంది.

## మకరం



ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

అనుకోని అవసరానికి కొద్ది ఋణం చేస్తారు. వాహనాల పట్ల, యంత్రాలతో, కరెంటు పనులు చేసేవారు జాగ్రత్తగా ఉండాలి. శుభకార్యాల నిర్ణయంలో పెద్దల సలహా తీసుకుంటారు. అనుకున్న పనులు ఏదో ఒక విధంగా పూర్తి అయ్యే అవకాశం ఉంటుంది. పెద్దల సహకారంతో కలిసి వారితో పరిచయాలు, విద్యా ప్రగతి బాగుంటుంది.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు

వృత్తి, ఉద్యోగాలలో శ్రమ ఎక్కువగా ఉంటుంది. సమర్థత పై అధికారుల గుర్తింపు ఉంటుంది. ఖర్చులు పెరిగి ఆర్థిక సర్దుబాట్లు చేస్తారు. ఉద్యోగ ప్రయత్నాల్లో అవకాశాలు లభించగలవు. కుటుంబసభ్యులతో చిన్న చిన్న గొడవలుంటాయి. సర్దుబాటు చేసుకోవాలి. పెద్ద పెట్టుబడుల వల్ల బాధలుంటాయి. వ్యాపార విస్తరణలో కొత్త పథకాలు పెట్టి అభివృద్ధికి సాగుతారు.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదము, ఉత్తరాభాద్ర, రేవతి

బంధుమిత్రులను కలుసుకుంటారు. ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబంలో సంతోషకరమైన సంఘటనలు ఉంటాయి. గృహోపకరణాలు ... కొనుగోలు చేస్తారు. కుటుంబ ఖర్చులు, అనవసర ఖర్చులు ఎక్కువైనా ఆర్థిక ఇబ్బంది ఉండదు. వ్యాపారంలో లాభాలు, అనుకున్న పనులు పూర్తి చేస్తారు. వృత్తి ఉద్యోగాలలో పని భారం, శ్రమ. గుర్తింపు గౌరవాలుంటాయి. దూరప్రయాణాలు చేస్తారు.

## జడ్పీ నిర్మాణం మళ్లీ మొదలైంది

నెల్లూరు దర్గామిట్టలో రెండేళ్ళక్రితం ప్రారంభమైన జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ భవన నిర్మాణం పనులు సంపూర్ణం కావడానికి ప్రభుత్వం నుండి నిధుల కేటాయింపు జరిగింది. అసంపూర్తిగా వున్న భవన నిర్మాణానికి, విద్యుత్, టేబుళ్ళు, కుర్చీలు, తదితర మౌలిక వసతులకు 3.10 కోట్ల రూపాయల నిధులను విడుదలచేసింది. కాకాణి హైస్కూలుగా వున్నప్పుడు జడ్పీ నుండి 85 లక్షలు, మినిమమ్ నీడ్స్ ప్రోగ్రాం నుండి కోటి రూపాయలు నిధులు కేటాయించగా భవననిర్మాణం జరిగింది. ఫర్నిచర్, కొంత భాగం భవన నిర్మాణం నిలిచిపోవటం వుండడంతో నిధుల కేటాయింపుకు ప్రభుత్వ అనుమతి కోసం పంచాయితీరాజ్ అధికారులు ఎదురుచూశారు. ఇప్పుడు అనుమతిరావడంతో అధికారులు హైదరాబాద్ ఉన్నత కార్యాలయానికి నివేదికపంపారు.

## ఏపీఆర్వో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌రెడ్డి

[illegible]

## ఉద్యోగాలీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని ... పట్ల శ్రద్ధ చూపాలని ... ఢిల్లీలో ... సామూహిక అత్యాచారం ... ర్యాలీగా ... స్త్రీ విముక్తి సంఘటన, ప్రగతిశీల ప్రజాస్వామ్య ఏద్యార్థి సంఘాలు ... వేశాయి. ... దాడిచేసి ... నిందితులను ఎన్‌కౌంటర్ చేసినట్లు ఈ కేసులో కూడా ... చేయాలని ... డిమాండ్ చేశారు. ... బి.లక్ష్మీకాంతం వినతిపత్రం అందించారు.


## సొసైటీల ఎన్నికలు

నెల్లూరుజిల్లా పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్స్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ పాలకవర్గానికి జనవరి 31వ తేదీ ఎన్నికలు జరుపుతున్నట్లు కో-ఆపరేటివ్ సబ్‌రిజిస్ట్రార్ వి.సుధాకర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి 29వ తేదీ నామినేషన్ల స్వీకరణ, 30వ తేదీ నామినేషన్ల పరిశీలన, 31వ తేదీ నామినేషన్ల ఉపసంహరణ వుంటుందని ఆయన వెల్లడించారు.

అలాగే నెల్లూరుజిల్లా పోలీసు ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ పాలకవర్గానికి జనవరి 31వ తేదీ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎల్.ప్రభాకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న నామినేషన్ల పరిశీలన, 31న తేదీ నామినేషన్ల ఉపసంహరణ వుంటుందని ఆయన వెల్లడించారు.

## ఆగని గొలుసు దొంగతనాలు

[illegible]



వధువు కావలెను — పెళ్లి సంబంధాలు — వరుడు కావలెను

1. 1983 ఆగష్టు 13 జననం. ఎత్తు 6". చదువు బి.టెక్(కంప్యూటర్స్). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, బెంగుళూరు. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తి విలువ 20కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
2. 1986 జనవరి 17 జననం. ఎత్తు 5'10". చదువు బి.టెక్(ఐ.సి.ఇ), యం.యస్.(అమెరికా). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, కాలిఫోర్నియా. కంపెనీ డెలాయిట్. జీతం 60కె. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తిపాస్తి 2కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
3. 1986 ఫిబ్రవరి 7 జననం. ఎత్తు 6". చదువు బి.టెక్(ఆర్.ఇ.సి) వరంగల్. యం.బి.ఏ(ఫైనాన్స్) ఐ.ఐ.యమ్(లక్నో). ఉద్యోగం ... బ్యాంకు. ముంబాయి. జీతం నెలకు లక్ష, ఆస్తి విలువ 7కోట్లు. ఉన్నతమైనరెడ్డి వ్యవసాయకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
4. 1983 మే 15 జననం. ఎత్తు 6". చదువు బి.టెక్(కంప్యూటర్స్), యం.యస్(ఓహియో). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, అమెరికా. జీతం లక్షడాలర్లు సంవత్సరం. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్తివిలువ 70కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
5. 1984 జూలై 29 జననం. ఎత్తు 5'8". చదువు బి.టెక్. ఉద్యోగం ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంకు. బెంగుళూరు. జీతం నెలకు 75,000/-. ఉన్నతమైనరెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తిపాస్తి 25కోట్లు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
6. 1988 అక్టోబరు 18 జననం. ఎత్తు 5'3". చదువు బి.ఫార్మసీ. యం.ఫార్మసీ(మద్రాసు). ఉన్నతమైనరెడ్డి వ్యవసాయకుటుంబం. ఆస్తిపాస్తి 1కోటి. స్వస్థలం నెల్లూరుజిల్లా.
7. 1986 మే 27 జననం. ఎత్తు 5'4". చదువు బి.టెక్. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. ఆస్తిపాస్తి 75లక్షలు. స్వస్థలం నెల్లూరుజిల్లా.
8. 1987 ఫిబ్రవరి 17 జననం. ఎత్తు 5'5". చదువు యం.సి.ఏ. ఉద్యోగం నారాయణ కాలేజి. జీతం 7000/-. ఆస్తిపాస్తి 25లక్షలు. ఉన్నతమైనరెడ్డి మధ్య తరగతి ఉద్యోగకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
9. 1989 ఆగష్టు 23 జననం. ఎత్తు 5'3". చదువు బి.టెక్ (కంప్యూటర్స్). ఆస్తిపాస్తి 11/2కోట్లు. ఉన్నతమైనరెడ్డి వ్యాపారకుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
10. 1991 జూన్ 17 జననం. ఎత్తు 5'3". చదువు బి.టెక్(కంప్యూటర్స్). ఉద్యోగం జూనియర్ సిస్టర్ ఇన్‌ఫోసిస్ సాఫ్ట్‌వేర్ కంపెనీ, హైదరాబాద్. జీతం నెలకు 12,000/-. ఉన్నతమైన మధ్యతరగతిరెడ్డి ఉద్యోగకుటుంబం. ఆస్తి విలువ 25లక్షలు. స్వస్థలం నెల్లూరుజిల్లా.


వివరాలకు: కొండూరు ... 25/2413, ... నెల్లూరు - 4. 98480 34522, 94406 39460

PDF Compressor Free Version



## మూ'వీ'క్షణం

### బాలయ్య మ్యూజిక్‌సెన్స్




సినిమాలలో కొత్తతరాన్ని ప్రోత్సహించడం, సీనియర్లను గౌరవించడంలో బాలకృష్ణకు ఒక ప్రత్యేక గుర్తింపు వుంది. బెల్లంకొండ సురేష్ నిర్మిస్తున్న తాజా చిత్రంలో హీరోగా నటిస్తున్న బాలయ్య ఆ సినిమాకి యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ జె.బి.ని మ్యూజిక్ డైరెక్టర్‌గా నియమించుకున్నట్లు [illegible]. ఈ సినిమాలో బాలకృష్ణ పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్‌గా కనిపించనున్నాడు. చిన్ని కృష్ణ దర్శకత్వంలో ఈ సినిమా రానుంది. ఈ సినిమా వివరాలు జనవరిలో వెల్లడించే అవకాశాలున్నాయి.

### 'ఈగ'కు మూడో స్థానం




'ఛత్రపతి', 'మగధీర', 'ఈగ' వంటి సినిమాలతో రాజమౌళిది తెలుగు సినీ పరిశ్రమలో తిరుగులేని చేయి అయ్యింది. స్టార్‌హీరోలు లేకపోయినా సినిమాను హిట్ చేయగల ఖ్యాతి ఆయనకు 'ఈగ'తో దక్కింది. 'ఈగ' చిత్రం టీవీల్లో వచ్చినప్పుడు దాని టి.ఆర్.పి రేటు 18కి చేరుకుంది. 'మగధీర' 22 టి.ఆర్.పితో మొదటి స్థానంలో, 'రోబో' 19 టి.ఆర్.పితో రెండో స్థానంలో వున్నాయి.

### 'భాయ్'తో సోనూ



ఏడేళ్ల క్రితం 'సూపర్' సినిమాలో నాగార్జునతో కలసి సోనూసూథ్ నటించారు. ఆ తర్వాత సోనూసూథ్ 'అరుంధతి', 'దూకుడు' వంటి చిత్రాల్లో విలన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. చాలా గ్యాప్ తర్వాత నాగార్జున సినిమాలో నటించే అవకాశం సోనూసూథ్‌కు లభించింది. నాగార్జున హీరోగా నటిస్తున్న 'భాయ్' సినిమాలో సోనూసూథ్‌ను కూడా ఎంపిక చేసినట్లు సమాచారం. రిచా గంగోపాధ్యాయ హీరోయిన్‌గా నటిస్తుండగా వీరభద్రం దర్శకత్వంలో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై ఈ సినిమా నిర్మిస్తున్నారు.

### వివాదంలో 'నాయక్'




సినిమా టైటిల్స్ తరచూ వివాదాలుగా తెరకెక్కుతూనే వుంటాయి. తాజాగా రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న 'నాయక్' కూడా వివాదాల జాబితాలో చేరింది. ఈ సినిమా టైటిల్ మార్చాలంటూ ఉస్మానియా యూనివర్శిటీలోని గిరిజన విద్యార్థులు ఆందోళనకు దిగారు. 'నాయక్' అనేది గిరిజనులకు రాజ్యాంగంగా వచ్చిన హక్కనేది వాళ్ల వాదన.


మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, గూడూరుప్రాంత ప్రజానీకానికి
2013 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.

SEGU RAMESH
Proprietor
SRI LAKSHMI GANESH ENTERPRISES
Suppliers of Quality Silica Sand & All Minerals
Office: 8/82, Raja Street, Gudur - 524101. Mine Site: Ballavolu, Chillakur (M)
SPSR Nellore Dist., Fax: 08624 - 253339, Cell: 09440567373.



పి.ఆర్. క్లబ్ సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, గూడూరుప్రాంత ప్రజానీకానికి
2013 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
గూడూరు శశిధర్‌రెడ్డి
ప్రెసిడెంట్

ఎల్లసిరి శ్రీనివాసులరెడ్డి - సెక్రటరి
ఆర్.బాలరాజు - ట్రెజరర్
--- కమిటీ మెంబర్లు ---
వై.గోపాలరెడ్డి, వై.జనార్ధన్‌రెడ్డి
కె.శ్రీనివాసులురెడ్డి, ఎన్.ఉమాశంకర్
పి.లక్ష్మీనారాయణ, కె.జనార్ధన్‌నాయుడు
జి.రామసుబ్బారెడ్డి, ఎం.రవీంద్రరెడ్డి
బి.పెంచలయ్య, ఎం.అమర్‌నాథ్‌రెడ్డి
P.R. CLUB - GUDUR


## ప్రభుత్వ మిగులు భూములను..
# నిరుపేద గిరిజనులకు పంచాలి

మందా కృష్ణయ్య

డివిజన్‌లో ఉన్న ప్రభుత్వ మిగులు భూములను అర్హులైన నిరుపేద గిరిజనులకు పంపిణీ చేయాలంటూ సోమవారం గూడూరు సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి నాయకుడు మందా కృష్ణయ్య మాట్లాడుతూ గూడూరు డివిజన్‌లో యానాదులు, చల్లా యానాదులు జీవన పరిస్థితి దుర్భరంగా ఉందని, గిరిజన కాలనీలలో సరైన వసతులు లేక అవస్థలు పడుతున్నారని, గిరిజనులకు కేటాయించిన భూమిని అగ్రవర్ణాలవారు ఆక్రమించి సాగుచేసుకుంటున్న వారి చెరనుండి భూములను విడుదలచేసి గిరిజనులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలను మంజూరు చేస్తున్నా అవి వారి వద్దకు చేరడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పలుగ్రామాలకు చెందిన గిరిజనులతో పాటు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పారి భాస్కర్, జె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న గిరిజనులు

## ఒరిస్సా వలస కార్మికులను స్వస్థలాలకు పంపారు



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒరిస్సా రాష్ట్రం నుండి మన రాష్ట్రానికి పనుల నిమిత్తం తీసుకొని వచ్చిన యజమానులపై కేసునమోదు చేస్తామని, అదే విధంగా అక్కడ నుండి ఇక్కడకు వచ్చిన కార్మికులకు అన్ని సదుపాయాలు కల్పించి వారి వారి స్వస్థలాలకు పంపించామని సబ్‌కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఒరిస్సా నుండి దాదాపు 132 మంది కార్మికులు వారి కుటుంబసభ్యులతో డివిజన్‌లోని పెళ్లకూరు మండలం, తాళ్వాయిపాడులో ఇటుకరాయి కోతకు రాగా కూలీలను అడ్డుకుని ఇటుక బట్టీ యజమాన్యం నిబంధనలను పాటించలేదని వారికి గూడూరులో ఆశ్రమం కల్పించి వారి నుండి రెవెన్యూ అధికారులు వివరాలు సేకరించి వారందరినీ గూడూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆశ్రయం కల్పించి వారి వివరాలను నమోదు చేసుకొని వారందరిని మంగళవారం నాడు రైలులో పంపించారు. ఈ విషయమై జిల్లా కార్మికశాఖ అధికారి ఇ.రఘురామయ్య, గూడూరు లేబర్ ఆఫీసర్ కోటేశ్వరరావులతో సబ్‌కలెక్టర్ సమావేశమై లేబర్ యాక్టు ప్రకారం కార్మికులను తీసుకొని వచ్చిన యజమానులపై ఎటువంటి కేసు నమోదు చేయాలో చేసి వారికి న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ సూచించారు.

## గూడూరు డివిజన్ వార్తలు

## దుండగులను కఠినంగా శిక్షించాలి




టవర్‌క్లాక్ సెంటర్‌లో రాస్తారోకో చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి నాయకులు

ఢిల్లీలో సామూహిక అత్యాచారానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సోమవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో స్థానిక టవర్‌క్లాక్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి ఎం.సునీల్ మాట్లాడుతూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి, యువజన, మహిళా సంఘాల నాయకులు, కార్యకర్తలపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేయడం అమానుషమన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి జి.అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు మల్లి, ఎస్.శోభన్, ఎన్.మల్లికా, కె.ప్రసన్న, టి.గాయత్రీ, శ్రీలక్ష్మి, శైలజ, ప్రవల్లిక, మంజుల, పూజి, అపర్ణ, లక్ష్మీ, రమ్య పాల్గొన్నారు.


మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, గూడూరుప్రాంత ప్రజానీకానికి
2013 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
వల్లంకొండ వెంకటసుబ్బయ్య
అధ్యక్షులు, చిల్లీస్ కమీషన్ మర్చెంట్స్ అసోసియేషన్
గూడూరు



మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, గూడూరుప్రాంత ప్రజానీకానికి
2013 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
మయూరి శ్యాం యాదవ్, ప్రొప్రైటర్
మయూరి స్వీట్స్ & బేకరీ
మయూరి డిజిటల్ ప్లాజా
హాస్పిటల్‌రోడ్డు, గూడూరు - 524 101.



గూడూరుప్రాంత ప్రజలకు, మిత్రులకు, మా శ్రేయోభిలాషులకు
2013 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
డా॥ జి.మైథిలి
యం.బి.బి.యస్. యం.డి., డి.జి.ఓ., ఎఫ్.ఎ.జి.ఇ.
కాన్పులు, గర్భకోశవ్యాధుల నిపుణులు
మైథిలి హాస్పిటల్
కూరగాయల మార్కెట్ దగ్గర, ఐ.సి.యస్.రోడ్డు, గూడూరు.
ఫోన్. 08624 - 253896.

PDF Compressor Free Version



# సామరస్యంగా పరిష్కరించుకోండి

## రైతు బజార్ వివాదంపై ఇరువర్గాలకు సబ్‌కలెక్టర్ సూచన

గూడూరు డివిజన్ కేంద్రమైన గూడూరు పట్టణంలోని రైతుబజార్ విషయంలో రాజకీయాలకు అతీతంగా సమస్యను పరిష్కరించుకోవాలని సబ్‌కలెక్టర్ జె.నివాస్ ఇరువర్గాల రైతులకు సూచించారు. 13ఏళ్ల క్రితం రాష్ట్రంలోని అన్ని డివిజన్ కేంద్రాల్లో రైతులు పండించుకున్న కూరగాయలను అమ్ముకునే విధంగా ఏర్పాటుచేసిన రైతుబజార్‌లకు నేడు రాజకీయ రంగు పులుముకోవడంతో ఆందోళన వ్యక్తంచేశారు. దీంతో వారు ఆవేదనకు గురై రోడ్డుమార్జిన్‌లో తాము పండించుకొన్న కూరగాయలను అమ్ముకొంటున్న తరుణంలో మార్కెట్ వ్యాపారులు అభ్యంతరం వ్యక్తం చేసి ఆందోళనకు దిగారు. దీంతో వారు సిపిఐ నాయకులను ఆశ్రయించడంతో వారికి అండగా ఆ నాయకులు నిలిచి రోడ్డు మార్జిన్‌లో వ్యాపారాలు నిర్వహించుకునేలా అనుమతి ఇవ్వాలని కోరారు.

రైతుబజార్‌లో ఓ పక్కన వ్యాపారాలు నిర్వహించేలా చర్యలు తీసుకొన్న తరుణంలో తాజాగా కొత్త వారిని రైతుబజార్‌లో దుకాణాలు ప్రారంభిస్తే తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకొనివచ్చారు. దీనికి స్పందించిన సబ్ కలెక్టర్ జె.నివాస్ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకొని అందరూ కలసికట్టుగా ఉండాలని సూచించారు.



రోడ్డుమార్జిన్ రైతులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నివాస్

## జగన్ విడుదలకు సంతకాల సేకరణ

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి జైలు నుండి త్వరగా విడుదల చేయాలని కోరుతూ సోమవారం ఆ పార్టీ నాయకులు స్థానిక టవర్‌క్లాక్ సెంటర్‌లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఎల్లసిరిగోపాల్‌రెడ్డి, పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వం జైలుకు పంపిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొని జగన్‌ను విడుదల చేయాలంటూ సంతకాలు చేశారు.


మా క్లయింట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, గూడూరుప్రాంత ప్రజానీకానికి
2013 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
S. RAMA MOHAN RAO, B.Com., FCA
S.V. Ratnam & Co.,
Chartered Accountants
13/160, Thyagaraja Street, Gudur - 524 101, Nellore Dist. A.P. Tel: 98624 - 52143



గూడూరు డివిజన్‌లోని 16మండలాల ప్రజలకు
2013 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు


సంక్రాంతి బువ్వయ్యయాదవ్
అధ్యక్షులు
గూడూరుడివిజన్ బిసి సంక్షేమసంఘం





కృతజ్ఞతాంజలి
రాష్ట్ర పంచాయితీరాజ్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొనుటకు కృషిచేసిన పంచాయితీరాజ్ డిప్లొమా ఇంజనీర్లకు, రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్
వి.గోపాలరెడ్డి గారికి
నా హృదయపూర్వక కృతజ్ఞతలు.
వీరందరికి 2013 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ..
షేక్ రియాజ్ అహ్మద్
అధ్యక్షులు, రాష్ట్ర పంచాయితీరాజ్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్, హైదరాబాద్.



LIC
నెల్లూరు డివిజన్ ఎల్ఐసి అధికారులకు, స్టాఫ్‌కు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు, ఏజంటుమిత్రులకు, పాలసీదారులకు, పట్టణశ్రేయోభిలాషులకు మరియు లయన్ మిత్రులకు
2013 నూతనసంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
మీ అందరి జీవితాలలో సంక్రాంతి వెలుగులు నింపాలని కోరుతూ
మీ...
Ln. మల్లెమాల మురళీరెడ్డి
డిస్ట్రిక్ట్ ఛైర్మన్ (ఇన్స్యూరెన్స్)
ఎల్ఐసి డెవలెప్‌మెంట్ ఆఫీసర్, గూడూరు బ్రాంచ్




మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, గూడూరుప్రాంత ప్రజానీకానికి
2013 నూతన సంవత్సర మరియు సంకాంత్రి శుభాకాంక్షలు

అట్ల శీనయ్య యాదవ్
ప్రొప్రైటర్
శ్రీ లక్ష్మీ శ్రీనివాస పాన్‌బ్రోకర్స్ & దిలీప్ హైరర్స్
1/573-1, మాళవ్యనగర్, గూడూరు, నెల్లూరు జిల్లా.





PDF Compressor Free Version















Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.